THE ANDHRA PATRIKA MADRAS

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఎట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల 5/- రూపాయలు
కలయువారు ఆలమూరు కో-ఆపరేటివు బ్యాంకు, ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా

ఆంధ్రపత్రిక

త్వరలో వస్తున్నది ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
శ్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది

Regd. No. M, 1118 సంపుటం 38 సంచిక 144 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 25-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

కఠినమైన షరతులతో కొరియా యుద్ధవిరమణ పైతిరిగి చర్చలు

సూచి చర్చల భగ్నతకు బాధ్యత పర్షియాదేనట

బ్రిటన్ ఆరోపణ: దక్షిణ పర్షియానుంచి బ్రిటిష్ పనివారి సత్వర ఉపసంహారణకు ఏర్పాట్లు

లండన్, ఆగస్టు 23. సూయెజ్‌గా పరిష్కార ప్రయత్నంలో మొదలైన సంభాషణలు, బ్రిటిష్‌మంత్రి రిచర్డ్ స్టోక్స్ రాయబారము భగ్నం కావడానికి పర్షియా కారణమని ఆరోపిస్తూ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం నేటి రాత్రి ఒక ప్రకటన చేసింది

ఆ ప్రకటనలో ఇలా ఉన్నది:— "ఈ పర్షియా ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితుల దృష్ట్యా సమాధాన పూర్వకమైన దృక్పథంతో ఈ విషయాన్ని పరిశీలించడానికి పర్షియా అంగీకరిస్తే, రాయబారాలు పునః ప్రారంభించడానికి బ్రిటన్ సంసిద్ధంగా ఉన్నది అయితే, అట్టి రాయబారాలకు ఒక మరుగు ఉన్నది కూర్చి 20 వ తేదిని సూయెజ్ కేంద్రం జాతిపరం చేస్తూ పర్షియా చేసిన మొదటిచర్యం ఆధారంగా ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్ ప్రతిపాదించిన ప్రణాళిక ప్రాతిపదికగా ఆ రాయబారాలు జరగాలి రాయబారాలు జరిగే అవకాశం కల్పించడానికి శక్తివంతం తేకుండా కృషి చేసిన హారిమన్‌కు బ్రిటన్ తన కృతజ్ఞత తెలియపరుస్తున్నది

ఈ లోగా సూయెజ్‌గా విషయమై పెట్టుకొన్న దరఖాస్తుపై హేగ్ కోర్టులో విచారణ కొనసాగించడానికి బ్రిటన్ ప్రభుత్వం కృషి చేస్తున్నది హేగ్ కోర్టు జూలై 25 న తీర్పు ఇస్తూ బ్రిటిష్ పక్షమే సమర్థించినట్లు పర్షియన్ ఇంజనీర్లు నిర్వహించడానికి సిద్ధమైనట్లు సూయెజ్ నిర్వహణకు అవసరమైనంత మంది పర్షియన్ ఇంజనీర్లు ఉన్నారు పరిస్థితులు మరి కొంత కాలంలోనే చక్కబడగలవు"

హారిమన్ వాషింగ్టన్ ప్రయాణం

వాషింగ్టన్, ఆగస్టు 23 ఎవరెల్ హారిమన్ లేహరాన్‌నుండి వెంటనే వాషింగ్టన్‌కు తిరిగివస్తారని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ నేడు ప్రకటించారు

పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు:- "రాయబారాలు భగ్నం కావడం విచారకరమైనా ఉన్నది ఒకవారంలో హారిమన్ ఇక్కడికి తిరిగి వస్తారు ఆంగ్లో-పర్షియన్ రాయబారాలు పునః ప్రారంభం కాగలవని నేను ఆశిస్తున్నాను అవసరమైతే హారిమన్ తిరిగి లేహరాన్ వెళ్ళగలరు" రాయబారాలు నిలుపుచేయబడినప్పటికీ, భగ్నం కాలేదని ట్రూమన్ పునరుద్ఘాటించారు.

బ్రిటిషువనివారి ఉపసంహారణ

అబ్దాన్, ఆగస్టు 23

దక్షిణ పర్షియాలోని సూయెజ్ ప్రాంతాలలోను, పర్షియా సింధుశాఖ వద్ద బందర్ మహూర్ రేవు నగరంలోను ఉన్న బ్రిటిషు, ఇండియన్, పాకిస్తానీ పనివారందరినీ ఉపసంహరించడానికి ఆంగ్లో-ఇరానియన్ సూయెజ్ సంస్థ ఈరోజున ఉత్తర్వు చేసినది

ఆ సంస్థ కార్యాలయ జనరల్ మేనేజరు ఎ ఇ మేసన్ ఇలా ప్రకటించారు - "తమ దేశాలకు పోయేమార్గంలో అబ్దాన్‌కు తిరిగిరమ్మని సూచించబడుతున్న 226 మంది బ్రిటిష్ పనివారికి, 143 మంది భారతీయులు, పాకిస్తానీలకు సూచించడమైనది బందర్ మహూర్‌లో ఉన్న 42 మంది బ్రిటిష్ వారిని, 89 మంది భారతీయులు, పాకిస్తానీలను కూడా ఉపసంహరించడం జరుగుతున్నది కెర్మాన్‌షా, బస్రాలలో ఉన్న 28 మంది బ్రిటిష్ పనివారిని బాగ్దాద్‌కు పంపుతున్నారు. పనివారి ఉపసంహరణ సోమవారం ఉదయానికి సమాప్తమౌతుంది అబ్దాన్‌లో 850 మంది పనివారినివిలిపి ఉంచడం జరుగుతుంది"

పర్షియా జాతీయ సూయెజ్ సంస్థ ప్రతినిధి అబ్బాస్ ముజ్జా ఇలా ప్రకటించారు -"సూయెజ్ గమనమునుండి బ్రిటిష్ పనివారి ఉపసంహరణకు పర్షియా అంగీకరించినది. సుస్థిరమేనా లోని సూయెజ్ గనిని సుశిక్షితులైన బలగపు పర్షియన్ ఇంజనీర్లు నిర్వహించనున్నారు సూయెజ్ నిర్వహణకు అవసరమైనంత మంది పర్షియన్ ఇంజనీర్లు ఉన్నారు పరిస్థితులు మరి కొంత కాలంలోనే చక్కబడగలవు"

జపాన్ శాంతి సంధి: బర్మా నిరాకరణ

—(o)—

కాన్‌ఫ్రాన్సిస్కో సభకు ప్రతినిధిరాదని జవాబు

రంగూన్ ఆగస్టు 23: జపానుతో వ్రాసుకొనవలసిన సంధి పత్రం ముసాయిదాను అమెరికా తయారుచేసి పంపింది ఈ ముసాయిదాను ఆధారంగా తీసుకొని తర్వ జరపడానికి కాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే సభకు రావలసినదని బర్మాకు అమెరికా ఆహ్వానము పంపింది

ఈ సంధి పత్రం ముసాయిదాను బర్మా ప్రభుత్వం నిరాకరించినదనిన్నీ కాన్‌ఫ్రాన్సిస్కో సభకు రావలసినదని పంపిన ఆహ్వానాన్ని కూడా తిరస్కరించినదనీ అధికారికంగా నేడు బర్మా ప్రభుత్వం ప్రకటించింది

సంధిపత్రపు ముసాయిదాను శ్రద్ధగా పరిశీలించిన తమ్మటనే బర్మా ప్రభుత్వము ఈ నిర్ణయానికి వచ్చినదనీ కాన్‌ఫ్రాన్సిస్కో సభకు తమ ప్రతినిధిని పంపడం వల్ల కలిగే ప్రయోజనం శూన్యమనీ బర్మా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు అన్నారు బర్మా ప్రభుత్వము చేసిన ఈ నిర్ణయాన్ని అమెరికా ప్రభుత్వానికి అందజేశారు

కమ్యూనిస్టులకు రిడ్జివే ప్రతిపాదించే సూచన

సమావేశస్థలం కూడా మారవచ్చునని అధికార్ల విశ్వాసం

టోకియో, ఆగస్టు 24 కేసాంగు సంభాషణలు విరమిస్తూ కమ్యూనిస్టులు పంపిన సందేశానికి జనరల్ రిడ్జివే త్వరలోనే సమాధానమిస్తారని తెలుస్తున్నది

యుద్ధ విరమణ సంభాషణలు తిరిగి ప్రారంభించడానికి రిడ్జివే మరింత కఠినమైన కొత్తషరతులు విధించవచ్చు సంభాషణలు జరిగే ప్రదేశం మార్పుచేయమనికూడా ఆయన కోరవచ్చును కమ్యూనిస్టుల ఆరోపణలను రిడ్జివే తన సందేశంలో ఖండిస్తారనికూడా తెలుస్తున్నది

'కమ్యూనిస్ట్ ప్రతినిధుల హత్యకు ప్రయత్నం'

కమ్యూనిస్టు సైన్యాధిపతుల ఆరోపణ

టోకియో, ఆగస్టు 24 కేసాంగు సంభాషణలు విరమింపబడడానికి కొలది గంటలముందు ఆ సంభాషణలలో పాల్గొంటున్న కమ్యూనిస్టు ప్రతినిధులను హత్యచేయడానికి సమితి సైన్యాలు ప్రయత్నించినవని కొరియాలో ని కమ్యూనిస్టుసైన్యాధిపతులు ఈరోజున ఆరోపణచేశారు

వారు జనరల్ రిడ్జివేకు పంపిన సందేశాన్ని పెకింగు రేడియో నేట ఉదయం ప్రసారం చేసింది

టోకియో, ఆగస్టు 23 కేసాంగు సంభాషణలు విరమించినట్లు కమ్యూనిస్టులు నేటి రాత్రి ధృవపరిచారు కేసాంగు ప్రాంతిపు తాటస్థ్యానికి విరుద్ధంగా సమితి యుద్ధవిమానాలు జరిపిన దాడికి సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పాలని కూడా కమ్యూనిస్టులు కోరారు.

ఉత్తర కొరియా సైన్యాధిపతి జనరల్ కిమ్ ఇర్ సుంగ్, చైనా సైన్యాధిపతి జనరల్ పెంగ్ టేహువాయ్, సమితి సైన్యాధిపతి జనరల్ రిడ్జివే మీదట పంపిన సందేశాన్ని పెకింగు రేడియో ప్రసారం చేసినది కేసాంగు ప్రాంతంపై సమితి యుద్ధ విమానాలు జరిపినదాడికి సమితిసైన్యాధిపతి సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పాలని వారు తిమ్మ పంపినట్లుగా కోరారు ఎమితి యుద్ధ విమానాలు దాడి జరిపినవంటూ కమ్యూనిస్టులు చేసిన ఆరోపణను జనరల్ రిడ్జివే ఖండించారు కాని, సంభాషణలు పునఃప్రారంభమయ్యే అవకాశాలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు కేసాంగు సంభాషణలు "నిలుపు చేయబడిన"వంటూ పెకింగు రేడియో ప్రకటించినది అందువల్ల సంభాషణలు పునఃప్రారంభం కావచ్చునన్న అభిప్రాయం ఇక్కడి వారికి ఉన్నది.

జనరల్ రిడ్జివే విడుదల చేసిన వివరణలో ఇలా ఉన్నది - "సమితి విమానాలు దాడిజరిపి, బాంబులు పడవేసినవన్న ఆరోపణ నిరాధారమైనదని పరిశోధనవల్ల ఋజువు అయినది ఇది కమ్యూనిస్టులు కల్పించిన సంఘటన"

పెకింగు రేడియో ఆరోపణ

పెకింగు రేడియో ప్రసారంచేసిన కమ్యూనిస్టు సైన్యాధిపతులసందేశంలో ఇలా ఉన్నది - "కేసాంగు ప్రాంతపు తాటస్థ్యానికి విరుద్ధంగా జరిగిన సంఘటనల పరిణామాలకు అమెరికనులు బాధ్యత వహించవలసి ఉన్నది కేసాంగు సంభాషణలు సఫలం కావడం చేయడానికి అమెరికనులు మొదటి నుంచీ ఎన్నో ప్రయత్నాలు చేశారు ఈసంఘటనలకు మీదట నుంచి సంతృప్తికరమైన సంజాయిషీ చేరడానికి ఎదురు చూస్తున్నాము"

కేసాంగులో ఉభయ ప్రతినిధి వర్గాలవారు, ఉపసంఘము కూడా జరుపుతున్న సంభాషణలు నిలిచిపోయినవి

ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 23 సమితి యుద్ధవిమానాలు కేసాంగు ప్రాంతంపై బాంబులు వేసినట్లు ఆరోపణ చేసి, కమ్యూనిస్టులు బాటకం ఆడుతున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఈరోజున ప్రకటించారు కమ్యూనిస్టుల చర్యవల్ల కేసాంగు సంభాషణలు అంతిమమైనవో, లేక తాత్కాలికంగా నిలుపు చేయబడినవో అమెరికా ప్రభుత్వానికి తెలియడం లేదని కూడా ఆయన చెప్పారు

కమ్యూనిస్టుల ఆరోపణ నిరాధారమైనది ఆసమయంలో కేసాంగు ప్రాంతంలో సమితి యుద్ధవిమానాలు లేవు అని ట్రూమన్ స్పష్టంగా చెప్పారు.

రాష్ట్ర సరిహద్దుల మార్పు సమస్యతో ముడిపెట్టవద్దు

బెంగాలు, బీహారు వివాదంపై చర్చకు పార్లమెంటులో రాజాజీ సమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 "రాష్ట్రాలను పునర్విభజించే సమస్య కేవలము పరిపాలనా సంబంధమైనది ఈ సమస్యను భాష, లేక జాతి భావానికి సంబంధించిన దానిగా తలచకూడదని సభ్యులకు కోరుతున్నాను," అని భారత ప్రభుత్వ హోంశాఖామంత్రి సి రాజగోపాలాచారిగారు నేడు పార్లమెంటులో బెంగాలు సరిహద్దులను మార్చాలని వచ్చిన తీర్మానముపై తీవ్రచర్చకు సమాధానమిస్తూ చెప్పారు.

"సభ్యులు చెప్పినట్లు బీహారు సంతాల్ పరగణాలు, ఉభయ బెంగాలుల మధ్య రాకపోకలకు ప్రతి బంధకాలు కలుగుతున్నయెడల రాకపోకలపరిగా జరిగేటట్లు చూచేబాధ్యత కేంద్రప్రభుత్వముపై వున్నది రాష్ట్రాలను ఆక్షేపించి మాదిరిగా తలచే ధోరణి వారు సంతాల్ పరగణాలకు కలిగిస్తున్నది పండిత నెహ్రూగారు అవలంబిస్తున్న విధానానికిన్ని, బ్రిటిషు ప్రభుత్వంవారు అవలంబించిన విధానానికి మధ్య పరుడికీ, వారికీ వున్నంత వ్యత్యాసం వున్నది సమస్య మరింత క్లిష్టమైనదిగా చేయరాదని ప్రజలకు విజ్ఞప్తిచేయడంలో తప్పేమీ లేదు, అనికూడా రాజగోపాలాచారిగారు చెప్పారు.

భాషారాష్ట్రాల సమస్యపై పండిత నెహ్రూ కైఖరిని డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారు, ఆచార్య రంగాగారు విమర్శించారు

ఉత్తరప్రదేశ్ వారు కొంత భూమి నిలిచారుకు ఇచ్చినట్లయితే, బీహారులో భాగంగా వున్న కొంత ప్రాంతాన్ని పశ్చిమ బెంగాలుకు ఇచ్చేటందు కు బీహారు సభ్యులకు హుస్సేన్ ఇమామ్, టాజామల్ హుస్సేన్ గారలు సమ్మతించారు పశ్చిమ బెంగాలు సరిహద్దులను మార్చాలని కోరుతూ శ్రీ ఉపేంద్రనాథ్ బర్మన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు నిరాకరించారు

శుక్ర, అంగారక గ్రహాలలో జంతుజాలం

రష్యన్ ఖగోళ శాస్త్రజ్ఞుని ప్రకటన

మాస్కో, ఆగస్టు 23: శుక్రగ్రహం మీదను, అంగారక గ్రహం మీదను పశువులైన జంతువులు కలవనిన్నీ, వృక్షజాతులు కూడ కలవనిన్నీ రష్యాలోని ఖగోళశాస్త్రజ్ఞుడగు దేశోవుగారు "కాంబోమోక్ పకాయా ప్రవ్‌దా" పత్రికలో తమకు నిర్ధారణగా తెలిసినట్లు వ్రాశారు

కాజాకస్తాను మ్యూజియమైన అల్మా పగరంలో పైచెప్పిన పత్రిక కాలాకు విలేకరితో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు: బృహస్పతి గ్రహం మీదను, శనిగ్రహం మీదను నెప్చ్యూన్, యూరేనస్ గ్రహాలమీదను హాత్మ జీవులు కాన్ని నివసిస్తూ ఉండవచ్చునని అన్నారు. ఈ గ్రహంమీద ఇండే శీతోష్ణస్థితిని బట్టి చూడగా ప్రాణికోటి ఉండడానికి తగిన శీతోష్ణస్థితిగా కల్పించింది గ్రహగోళం పరిశోధనకోసం కాజకస్తానులో దూరదర్శినియంత్రాలు గల యంత్రమందిరము నిర్మించబడునని దేశోవుగారు అన్నారు.

ఈజిప్టు రాజు అంగరక్షకుల జాగ్రత

హత్యా ప్రయత్నం జరుగనున్నట్లు వదంతుల ఫలితం

పైరో, ఆగస్టు 23: వివాహవంతరం భార్యతో కలిసి ఇక్కడ వినోద పర్యటన చేస్తున్న ఈజిప్టు రాజు ఫరూక్‌ను హత్యచేయడానికి ఎవరో ఈజిప్టులు ఇద్దరు స్విట్జర్లాండ్ నుంచి రహస్యంగా బయలుదేరి వస్తున్నట్లు వదంతులు పుట్టడంవల్ల, రాజుగారి రక్షణకై పోలీసులు ఇక్కడ ప్రత్యేకమైన బందోబస్తులు చేశారు.

అట్లీ ట్రూమన్లు కాశ్మీర్ సమస్యను తేల్చవలెను

సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ అధ్యక్షుని సూచన

పెషావరు, ఆగస్టు 23: కాశ్మీరు తగాదాలో స్వయంగా జోక్యం కలిగించుకోవాలని అట్లీకి, ప్రెసిడెంటు ట్రూమన్‌కు పాకిస్తాన్ పశ్చిమోత్తర సరిహద్దురాష్ట్ర అసెంబ్లీ అధ్యక్షుడు అల్లాబక్షు విజ్ఞప్తి చేశాడు. 'ఈ ఇద్దరు ఇండో-పాకిస్తాను ఉపఖండానికి స్వయంగావచ్చి తగాదా పరిష్కారం చేయాలి పెషావరు ప్రాంతంలో కన్నీ మంచిది ప్రపంచోద్యమ నాయకుడు ట్రూమన్, కామన్‌వెల్తు నాయకుడు అట్లీ కాశ్మీరుకు స్వయంగావచ్చి సమస్యా పరిష్కారానికి తోడ్పడడం అత్యవసరం' అని అల్లాబక్షు చెప్తున్నాడు.

త్వరలోనే ఈజిప్టు బ్రిటన్ ఒప్పందం రద్దు

కైరో ప్రభుత్వ సంకల్పం: నాహాస్ పాషా ప్రకటన

అలెగ్జాండ్రియా, ఆగస్టు 23: ఈజిప్టులోని వాఫద్ పార్టీ ప్రతిష్ఠాపకుడైన నాహాస్ జస్టల్ పాషా వర్ధంతి దినమున జరిగిన ఒక పెద్ద బహిరంగసభలో ఈజిప్టు ప్రధాన మంత్రి ముస్తఫా ఎల్ నాహాస్ పాషా చేసిన ఉపన్యాసాన్ని ఈజిప్టుదేశమంతా రేడియో ద్వారా ప్రసారం చేశారు.

1936 సంలో ఈజిప్టుకు ఇంగ్లండుకు మధ్య జరిగిన కిడంబడిక ప్రయోజనం ఇక లేదు ఆ ఒడంబడికను రద్దు చేసివేయవలసిన సమయం వచ్చింది భగవంతుడు మేలుచేస్తే ఆ ఒడంబడిక త్వరలోనే రద్దుచేసి వేస్తాము బ్రిటిషువారితో చాలా దీర్ఘకాలంగా సంప్రతింపులను సాగించడమైనది బ్రిటిషువారికి సైనా పాతకాలపు సామ్రాజ్యభిలాష తత్వమును నిరమించాలి ప్రస్తుత మారిన పరిస్థితులలో ఆ తత్వం ఇంకా వారిలో ఉండుట ఎంతమాత్రమున్నూ సమంజసమూ కాదు యుక్తియుక్తమూ కాదు

ఈజిప్టున్నూ సూడానున్నూ రెండూ ఏకరాజ్యంగా ఈజిప్టులోనే చేరి ఉండాలి అరీతిగా కోరడానికి యీజిప్టుకు హక్కువుంది. ఆ విషయమును బ్రిటిషు గ్రహించి ప్రవర్తించాలి అట్టి సైబువాదీపాంతి ఏకీకరణమునకు బ్రిటిషువారు, అటంకములను కల్పించకూడదు ఈజిప్టు ప్రజాభిప్రాయమువల్ల పంచ వర్షిపది యీజిప్టు ప్రభుత్వమే గాని మరొకటికాదు

1936 సంలో జాటి ఆంగ్లో యీజిప్టు ఒడంబడికను రద్దుచేయుటకు యీజిప్టు ప్రభుత్వం కృతనిశ్చయమై ఉంది ఈజిప్టు ప్రజల యీ కోరికలను నెరవేరనీయకపోయిన రెండేండ్లు, మహా సంగ్రామం సంభవించిన సమయంలో పశ్చిమరాజ్యాలకు యీజిప్టు మిత్రరాజ్యంగా ఉండి తోడ్పడలేదు

బ్రిటిష్ విదేశాంగమంత్రి అభ్యర్థన

లండన్, ఆగస్టు 23 బ్రిటిష్ విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్ ఈజిప్టు ప్రధానికి, విదేశాంగ మంత్రికి పంపిన లేఖలలో శతాబ్దపుదేశాల మధ్య రాయబారాలు జరగడానికి అవకాశం లేకుండా చేయలేదనీ, అట్టి సమస్య ఏదీ పుట్టిన్నాం కాలే దని తెలియపరిచారు తమ సెలవు మీద వాళ్ళలో ఉన్నంతకాలం "అట్టి అవకాశాలు లేకుండా చేసే చర్యలను ఏదేశము జరుపకూడ"దని కూడా మారిసన్ అభ్యర్థించారు.

ఈజిప్టు రాయబార కార్యాలయం ఇంతకు ముందు చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు పై విషయాలను పల్లవిచేశారు

జూలై 30 న బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిసన్ చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు పై విషయాలను పల్లవిచేశారు

జూలై 30 న బ్రిటిష్ విదేశాంగ మంత్రి మారిసన్ చేసిన ప్రకటనవల్ల ఈ పుధయ దేశాలమధ్య రాయబారాలు జరగడానికి అవకాశం లేకుండా పోయినదంటూ ఈజిప్టు ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది ఆ ప్రకటనలోని విషయాలను పునరుద్ఘాటిస్తూ ఇక్కడి ఈజిప్షియన్ రాయబార కార్యాలయం ఈరోజున ఒక ప్రకటన చేసింది

"ఈజిప్టు హక్కులకు, బ్రిటిష్ కోరికలకు విపరీతమైన భేదా ఉన్న"దని కూడా ఆ ప్రకటనలో వున్నది

సంస్థానంలో 200 స్థానాలకూ కాంగ్రెస్ అభ్యర్థుల పోటీ

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 28 సంస్థాన శాసనసభకు నిర్ణీతమైన 175 స్థానాలకూ, పార్లమెంటులోని 25 స్థానాలకూ కూడా కాంగ్రెసు అభ్యర్థులను నిలబెట్టి పోటీ చేస్తుందని సంస్థాన ప్రదేశ కాంగ్రెసు కార్యదర్శి యువ మాడపాటి రామచంద్రరావుగారు వెల్లడించారు ఈ స్థానాలకు మొత్తం మీద ఎంతలేదన్నా 400 దరఖాస్తులైనవి ప్రస్తుతం ఈ తేదీ నాటికి ఆఖరు గడువు తేదీ సెప్టెంబరు 5 ఎన్నికల సంఘ ప్రధాన పరిశీలకం బిందూగారి అధ్యక్షతన ఇవాళ జరిగింది ఈ సమావేశంలో శాసనసభ ఎన్నికలకు నిలిచే అభ్యర్థులకు తిలా నూరురూపాయలూ, పార్లమెంటు ఎన్నికలకు నిలబడేవారికి తలా 250 రూ॥ దరఖాస్తు రుసుం నిర్ణయింపబడింది హరిజనులకూ, షెడ్యూలు జాతులవారికీమాత్రం ఈ రుసుము పరుసను 10, 25 రూపాయలుగా ఏర్పాటుచేశారు అభ్యర్థులను ఏరుతూపడంలో కేవలమూ వారి యోగ్యతలను మాత్రమే గమనించాలి గాని, వర్గ విచక్షణ ప్రమేయానికి పోరాదని సభవారు ఏకగ్రీవంగా నిర్ణయించారు

లింగగిరి గ్రామంలో ఇద్దరి దారుణ హత్య

జగ్గయ్యపేట ఆగస్టు 28 హుజూర్‌నగరు (నైజాం) కు 8 మైళ్ల దూరంలో ఉన్న లింగగిరి గ్రామంలో జమీందారీ భాగస్తుడైన మంత్రిప్రగడ రాఘవరావుగారిని, వారిగుమాస్తా వెంకటప్పడిని, యీ 20 వ తేదీరాత్రి కమ్యూనిస్టులు కాల్చిచంపినట్లు తెలియవచ్చింది

రాఘవరావుగారి యింటిముందున్న చేతకోలు రాజాగారి యింట్లో ఎస్ ఎ డి క్యాంపు ఉండిగూడా యీ దుర్ఘటన జరిగింది. (స్వ వి)

ఉప్పు వ్యాపారానికి రాష్ట్రాల అసమ్మతి

భారతప్రభుత్వ విధానంపై గాడ్గిల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ఉప్పు వ్యాపారాన్ని కూడా రాష్ట్రప్రభుత్వాలే స్వయంగా నిర్వహించాలని ఈ సంవత్సరం మే లోనే జాతీయ కేంద్రప్రభుత్వం ఆయా రాష్ట్రప్రభుత్వాలకు సూచించిందనీ, కాని రాష్ట్ర ప్రభుత్వాలలో ఇంచుమించు అన్నీ ప్రస్తుత పరిస్థితులలో ఇంతటి క్రమంలో కూడిన వ్యాపారాన్ని తాము నిర్వహించడం దుర్ఘటమని సమాధానం ఇచ్చినందువల్ల ఆ ఆలోచనను కేంద్ర ప్రభుత్వం సంక్షేపించు కొన్నదనీ, ఎస్ వి గాడ్గిల్ గారు పార్లమెంటులో ఈ వేళ ఖుదీరామ్ మహాతాగారు వేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పుకొచ్చారు

ఉప్పుపన్ను రద్దు చెయ్యడంవల్ల ప్రభుత్వానికి 11 కోట్ల రూపాయల ఆదాయం తగ్గటం ఒక్కటే ఫలితంగా కన్పిస్తున్నది దీనివల్ల అటు వాడకందారులకు ఏమీ లాభం కల్గడంలేదు అని గాడ్గిలుగారు చెప్పారు

బొంబాయి శాసనసభలో డాంగే సభ్యత్వం

పూనా, ఆగస్టు 28: కమ్యూనిస్టు సభ్యుడు ఎస్ ఏ డాంగేగారి శాసన సభ్యత్వాన్ని రద్దుచేయకూడదని బొంబాయి శాసనసభ ఈవేళ తీర్మానించింది, ఏ సభ్యుడైనా వరసగా 3 నెలల పాటు శాసనసభ సమావేశాలకు గైర్హాజరైతే, అతని సభ్యత్వాన్ని రద్దు చేయవచ్చును కాని ఆ నిబంధనను ఈయనకు పట్టింద వర్తించరాదని శాసనసభ అభిప్రాయపడింది

ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు సంఘంవారి వారపత్రిక
కాంగ్రెసు
సంపాదకుడు వట్టికొండ రంగయ్య
ప్రతి ఆదివారం వెలువడుతుంది
సాలు చందా రు. 6 లు వి పి లు పంపబడవు
26-8-51 తేదీగల పత్రిక నేటి వెలువడింది
½ డెమ్మీసైజు 12 పేజీలు వెల రెండుఅణాలు
ఏజంట్లు లేనిచోట్ల డిపాజిట్లు కట్టగల సమర్థులైన ఏజంట్లు కావాలి
అప్పర్టయిజుమెంట్లకు, తదితర వివరాలకు వెంటనే వ్రాయండి:
మేనేజరు, కాంగ్రెసు, పురుషోత్తం బిల్డింగ్సు, మద్రాసు 2

రైలుదారి నికాపలా కాస్తున్న మిలిటరీపై దుండగుల కాల్పులు

కేసముద్రం మహబూబాబాదులమధ్య సంఘటన

ఖమ్మంమెట్టు, ఆగస్టు 24 గతరాత్రి కేసముద్రం, మహబూబాబాదు స్టేషన్ల మధ్య రైల్వే లైనుమీద గస్తీతిరుగుతున్న మిలిటరీ బలగంపై కమ్యూనిస్టులు దాడిచేసి గాయపరచినట్లు ఇక్కడికి వార్తలచ్చింది గస్తీదార్లపైన కమ్యూనిస్టులు తుపాకి కాల్పులు సాగించినట్లూ, వాటిమూలంగా గస్తీదార్లలో 8 మంది గాయపడ్డట్లూ తెలుస్తున్నది వివరాలు ఇంకా తెలియలేదు ఈ సంఘటన మూలంగా ఢిల్లీ ఎక్స్‌ప్రెసు గతరాత్రి మహబూబాబాదులో కొన్ని గంటలసేపు ఆగిపోతలసి వచ్చింది

చిన్నూరు తాలూకాలో కమ్యూనిస్టు కిరాతకాలు

హైదరాబాదు, ఆగస్టు 22 ఈనెల 16వ తేదీతో అంతమైన వారమందు అదిలాబాదు జిల్లా చిన్నూరు తాలూకాలో కమ్యూనిస్టు దళములు గా గృహదహనాలూ, లూటీలూ చాలా జరిగినట్లు తెలుస్తున్నది 8-వ తేదీనాడు లక్ష్మీపురంలోని వెంకట నరసింగరావుగారియిల్లూ, ఆ మరుసటి రోజున కిరిపైల్లిలోని కొల్లి పురుషోత్తంగారి యిల్లూ తగులబెట్ట బడినాయి అలాగే, వింటెవిల్లి గ్రామాల్లోని కొన్ని యిండ్లనుంచి ఆహార ధాన్యం లూటీ చేసుకుపోయి అవసరమున్న వారికి పంచిపెట్టారు.

లోకోక్తి

అంతర్జాతీయ సమస్యలు

ఆ రోజుల్లో ఆ రాజ్యాలు ఇతర రాజ్యాలతో సంబంధాలు పెట్టుకొనేవి కావు.

కావలెను

అనేక రకముల గొప్ప తరగతి

కార్బన్‌కలేసిన క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించటానికి ఏజంట్లు కావలెను పరభాషస్తులారులు అర్హత గలవారై యుండవలెను కాంటిల్సుకు తిరిగి పట్టు అవసరము. National Calendar Mfg Co, Howrah

నోటీసు

మద్రాసు, హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు కమీషనర్ల బోర్డువారి యెదుట

మద్రాస్ హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు ఆక్టు 1926 (మద్రాసు ఆక్టు II ఆఫ్ 1927) సెక్షన్ 65-ఏ (1) క్రింద నోటీసు

కృష్ణాజిల్లా, నడివాడ తాలూకా, నడివాడలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి ఆలయము విషయములో 20-8-51 నేది 8/51 నోటీసు నంబరు

నోటిఫికేషన్

కృష్ణాజిల్లాగుడివాడతాలూకా

నడివాడలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి ఆలయము, దానికి సంబంధించిన ఎండోమెంట్సున్నూ, సరిగా పరిపాలింపబడుట లేదని బోర్డువారు నమ్ముటకు కారణము ఉండుట వల్లను, పదకు ఆలయమునొక్కయు, ఆలయమునకు చెందిన ధర్మాదాయములనొక్కయు మేలు కొరకున్ను, దినుక తెలిపిన కారణముల వల్ల, 1927 మద్రాసు ఆక్టు II చాప్టర్ VI-ఏ నిబంధనలకు పదకు ఆలయము దాని ధర్మాదాయములు లోబడి యుండు పట్లు తెలియజేయుట, పదకు చాప్టరు నిబంధనల క్రింద తర్యలు తీసుకొనుట అవసరమని బోర్డువారుత్పత్తి పైపడుటవల్ల మన్ను, అట్టి నోటిఫికేషన్ యొందుకు జారీచేయకూడదో పదకు ఆలయము ట్రస్టీలు, దాని ధర్మాదాయముల విషయములలో ప్రయోజనమున్ను తదితరులు 11-10-51 నేది లోపల లిఖితపూర్వక మగు కారణములు తెలుపవలసినదిగా యిందుమూలమున కోరబడుచున్నారు ఈ నోటీసుకు సమాధానముగా చేరు అక్షేపణ గాని అక్షేపణలు గాని లేకపోతే పున్న యెడల, 17-10-51 నేది మధ్యాహ్నము 3 గంటలకు బోర్డు వారిచే మద్రాసులో వారి ఆఫీసునందు విచారింపబడును. అక్షేపించదలచిన వారు తమ అక్షేపణ ప్రతులను రెండేసి అదనముగా వాఖలు చేయవలసి యున్నది

చర్య తీసుకొనదలచుటకు కారణములు

మద్రాసు హైకోర్టు ఏ ఎస్ నం 880/44 లో నిర్ణయించిన స్కీము ఆలయపరిపాలనకు పరిపడలేదు స్కీము క్రింద అవసరమైన శెక్యూరిటి నిచ్చుటకు యిష్టముగల గొరక ట్రస్టీలు యెవరున్ను లభించలేదు ఆలయ పరిపాలనకు ప్రస్తుతమున్న ఏర్పాటువల్ల ఆలయ ధర్మాదాయములు ఉపేక్షింపబడినవి ట్రస్టుకు కాబడి పట్టుపైనది ఎన్నో భూములనుండి పరిణామ ఫలపాయము చేకూరుటకు వాటిని అభివృద్ధి పరచలేదు ఏండ్ల తరబడిగా కొన్ని భూములు పాడుబడిలేక పడియున్నవి కాలీలను సక్రమముగా వసూలు చేయుటలేదు. వంశపారంపర్యంగా మన్న ట్రస్టీల ఎన్నో వేల రూపాయల ట్రస్టు నిధులను దుర్వినియోగపరిచియున్నారు పదకు ట్రస్టీలనుండి ఆ సొమ్మును వసూలు చేయుటకు జీతకొమాడ బోర్డుకు బాధ్యతగల ఒక ఉద్యోగిని నియమించుట అత్యవసరము

వి. ఎన్ రావు,
కార్యదర్శి

మద్రాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు

మాచ్‌ఖండ్ హైడ్రో-ఎలెక్ట్రిక్ స్కీం

రెండు ఇన్‌స్పెక్షన్ బంగళాలను - ఒకటి ఒనుపడిల్లె కాంపు వద్దను మరి యొకటి మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం జాలాపుట్ కాంపువద్దను నిర్మించుటకు టెండర్లు పిలువబడిన టెండర్లు 29—9—1951 నేది సాయంత్రము 5 గంటలవరకు యీ ఆఫీసుకు చేరులాగున దినుక సంతకము కాబడిచే కోరబడుచున్నవి

దినుక సంతకముదారు ఆఫీసులోను, కాకినాడ ఆర్ ఎస్ డాబా గార్డెన్సు, సూపరింటెండింగ్ యింజనీరు, టి ఎల్. సి. (వార్తు) ఆఫీసులోను ఒరిస్సా, కోరాపుట్, పి డబ్ల్యు డి, ఎగ్జిక్యూటివు యింజనీరు ఆఫీసులోను టెండరు పెట్టుకు రు 5-1-8 లున్ను టెండర్ఫారముల స్పెసిఫికేషన్లు రు 2-0-6 లున్ను చెల్లించి పొందవచ్చును

కి డిపార్టుమెంటల్ ఫారములో గడువు తేదీ లోపల దాఖలు చేయని టెండర్లు అంగీకరింపబడవు

పి టెండరును గాని అన్ని టెండర్లను గాని ఎట్టి కారణములను తెలుపకయే నిరాకరించుటకు సూపరింటెండింగ్ యింజనీరుకు హక్కు కలదు

సూపరింటెండింగ్ యింజనీరు
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం,
మాచ్‌ఖండ్ బోడు కోరాపుట్ జిల్లా, ఒరిస్సా

Telegrams: DUDUMENGER

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ బి॥ నవమి
1951 సం॥ ఆగస్టు 25 శనివారం
శ॥ నవమి 24-0 లో తా 12-0 వ వర్జ్యం 8-5 వ 4-52 వ శ్రీ కృష్ణజయంతి
బి॥ నవమి ఆగస్టు 26 ఆదివారం
ఆ॥ నవమి ఉ 7-6 తుగ తా 2-56 వర్జ్యం ఉ 6-17 వ 8-4 వ

ఆంధ్రపత్రిక

ఒడిశాయందు దొరకునిండిన కడపటి
మద్రాసులో తన కమీషనుకు గల ఆ
పోలీసుకు పనిచేయుటకుగా పరాయణము
కరమరక్షణకుమం రెండవ (మహాపత్రిక)

ఖర సం॥ శ్రావణ బి॥ నవమి
శనివారం

రాజీ సంప్రతింపుల విరమణ

"హెహరాన్, కేసాంగ్ సంప్రతింపుల విరమణ ఇంచుమించు ఏకకాలంలో జరగడం కాకతాళీయమే కావచ్చు కాని బ్రిటన్-పర్షియా సంప్రతింపులు, నమితి-కమ్యూనిస్టు సంప్రతింపులు వాదాపు ఒకేరీతిగా సాగినవి. ఈ రెండు సమస్యల్లోనూ అన్యుల ప్రమేయం ఉన్నదని చెప్పడానికి తగిన ఆధారాలు లేకపోలేదు ఏమైనా ఈ రాజీ సంప్రతింపులు విఫలమవడంవల్ల యిద్దరు ప్రమాదం మరింత సన్నిహితమైందనే భావం కలుగుతున్నది అటు హెహరాన్ సంప్రతింపులు, ఇటు కేసాంగ్ సంప్రతింపులు కూడా చాలా స్వల్పవిషయం మీద పేచీపడ్డవి విరమించబడినవి అబదాన్ నూనెయంత్రాగారానికి బ్రిటిష్‌పౌరుడు మేనేజరుగా ఉండాలని రిచర్డ్ స్టోక్సు ప్రతిపాదించాడు అది తమకు సమ్మతం కాదని పర్షియా ప్రభుత్వం తిరస్కరించింది రాయబారాలను ఇక కొనసాగించడం లేదని చెప్పి స్టోక్సు బ్రిటన్ వెళ్ళిపోయాడు ఈ పరిస్థితికి పర్షియా ప్రభుత్వమే పూర్తిబాధ్యత వహించాలని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది

బాధ్యత ఎవరిదైనా ఈ రాజీ ప్రయత్నాలు విఫలమవడంవల్ల ప్రాప్తించే నష్టాలను ఇరుపక్షాలూ వారితోబాటు పర్షియా చమురుపై ఆధారపడివున్న అనేక యితర దేశాలూ సమంగానే అనుభవించాల్సి ఉంది బ్రిటిష్‌ప్రభుత్వం మూసి పరిశ్రమను జాతీయం చేయడానికి పర్షియాకు అధికారం వుందని అంగీకరించింది ఆ అధికారాన్ని పురస్కరించుకొని పర్షియా మూసె యంత్రాగారాలను స్వాధీనం చేసుకోదలిస్తే అభ్యంతర పెట్టడానికి బ్రిటన్‌కు అధికారం లేదు కాని బ్రిటిష్ అవసరాలను తీరుస్తూ, మూసె యంత్రాగారంలో పని చేస్తున్న సాంకేతిక ప్రవీణుల తొలగించకుండా పరిశ్రమను నిర్వహించడానికి పర్షియా సమ్మతించింది బ్రిటిషు ప్రతినిధి రిచర్డ్ స్టోక్సు చేసిన ప్రతిపాదనల వివరాలు వెల్లడి కాకపోయినా, మిగతా విషయాల మీద సమాధానం కుదిరినట్లు, ఒక్క మేనేజరు నియామకం మీద సమాధానం కుదరక పోవడంవల్లనె సంప్రతింపులు విఫలమైనట్లు పర్షియా ప్రధాని చేసిన ప్రకటనవల్ల స్పష్టమౌతున్నది

ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధిగా పర్షియా చమురు సమస్య పరిష్కారంలో మధ్యవర్తిత్వం వహించిన అవరల్

హారిమన్ "బ్రిటన్ ఇంతకు మించి చేయకల్గించేదేమీ లేదు" అని స్పష్టంచేసి స్టోక్సు ప్రతిపాదనలను అంగీకరించవలసిందిగా డాక్టర్ మొసాద్దిక్‌కు సలహా ఇచ్చెను పర్షియా ప్రధాన మంత్రి ఆ సలహాను అంగీకరించి నట్లే కన్పిస్తుంది కిర్మాగారా మేనేజరు ఎవరుండాలన్నది ఇరు పక్షాలకూ ముఖ్యమే కావచ్చును కాని ఇంతకంటె ప్రధానమైన మరితులపై సమాధానపడి చివరికి ఒక్క 'ఉద్యోగి' విషయంలో పేచీపడ్డం వివేకవంతంగాదు

రాజీ సంప్రతింపులు శాస్త్రీయంగా నిల్చిపోయినవే గాని పూర్తిగా విరమింపబడలేదని అవిరిల్ హారిమన్ ప్రకటించారు బ్రిటిషు ప్రతినిధి రిచర్డ్ స్టోక్సుకూడా రాయబారాలను తిరిగి ప్రారంభించడం సాధ్యం అవుతుందనే తాను ఆశిస్తున్నట్లు ప్రకటించాడు ఇంతవరకూ జరిగిన సంప్రతింపులవల్ల ఏమి ప్రయోజనం లేదనడానికి వీల్లేదనికూడా బ్రిటిషు లార్డ్ ప్రివిసీల్ అన్నాడు ఈలోపున ఇరుపక్షాలవారూ ఈ పరిస్థితులు విమర్శించి పోయే చర్యలను వేటినీ తీసుకోరనీ ప్రకటనలేవీ చేయరని ఆశిస్తున్నాము

కేసాంగు సంప్రతింపుల విరమణకూడా ఇంచుమించు చాలా చిల్లర విషయం మీదనే జరిగింది ఈ విధంగా శాస్త్రీయంగా సంప్రతింపులను విరమించడం, తిరిగి ప్రారంభించడం గత 45 రోజుల్లో అనేక పర్యాయములు జరిగింది నమితి విమానాలేవో "అగ్నిబాంబులు" ప్రయోగించి "కేసాంగ్ శాటస్థ్యానికి" భంగం, కలిగించెనని ఆరోపించి కమ్యూనిస్టులు యుద్ధవిరమణ సంప్రతింపులను ఇక కొనసాగించమని ప్రకటించారు నమితి పర్వసేనాని జనరల్ రిడ్జ్‌వే కమ్యూనిస్టులు చేసిన ఈ ఆరోపణలను గురించి జరిపిన విచారణల ఫలితంగా నమితి విమానాలేవీ తటస్థ ప్రాంతంపై దాడి జరపలేదని ధృవపడింది లోగడ ఇట్టి ఆరోపణలే జరిగినప్పుడు ఉభయులూ కలసి జాయింటుగా విచారణ జరిపి యథార్థం తెలుసుకున్న తరువాత తిరిగి సంప్రతింపులను ప్రారంభించారు కమ్యూనిస్టులు ఈ పర్యాయం ఆ మార్గాన్ని అనుసరించకపోవడం బట్టి వారు యుద్ధవిరమణ సంప్రతింపులకు మాత్రమే సుముఖులుగాని, యుద్ధవిరమణకు గాదని, ఈ సంప్రతింపులను కొనసాగిస్తూ తమ సేనలను తిరిగి యుద్ధానికి సన్నద్ధం చేస్తున్నారని అనుకోవలసివస్తున్నది తటస్థ ప్రాంతం విషయంలో యుద్ధవిరమణ సరిహద్దుపై దాదాపు సమాధానం కుదురుతూ ఉన్నసమయంలో కమ్యూనిస్టులు సంప్రతింపులను విరమింపడం బట్టి వారి అంతరంగిక ఉద్దేశ్యాలనే శంకింపవలసివస్తున్నది

కేరళ కాంగ్రెస్ కార్యకర్తల సత్యాగ్రహం

త్రివేంద్రం, ఆగస్టు 23: తిరువాన్కూర్ కొచ్చిన్ కాంగ్రెసు నాయకులలో బహుమత్యాన్ని కలిగిస్తే దుకు ఇరవై అయిదుమంది కాంగ్రెసు కార్యకర్తలు ఈవేళ త్రివేంద్రంలో సత్యాగ్రహం ప్రారంభించారు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఈవేళ అపరాహ్నం కాంటాన్మెంటు పోలీసులో సమావేశం కాబోతున్న సమయంలో ఈ 25 మంది సత్యాగ్రహులు సమావేశ స్థలానికి మంత్రులవుగానీ, సభ్యులనుగానీ ఎవరినీ బస్లో నివ్వకుండా దారి కడ్డంగా తిష్ఠవేశారు

లండన్, ఆగస్టు 24: హెహరాన్ రాయబారాలలో పాల్గొన్న బ్రిటిషు ప్రతినిధివర్గ నాయకుడు రిచర్డ్ స్టోక్సు హెహరాన్‌నుండి విమానంలో వేడిక్కడికి చేరుకున్నాడు.

పిల్లల విద్యాభ్యాసంపై తల్లిదండ్రులకు సలహా

పరీక్ష కేంద్రాలు కావాలని మాధవమీనన్ సూచన

మద్రాసు, ఆగస్టు 24 చాలాసందర్భాలలో తల్లిదండ్రులకు పిల్లలచేత ఏమి చదివించాలో వారిని ఏమార్గంలో పెట్టిన మంచిదో తెలియకుండావుంది ఈసమస్యను పరిష్కారం చేయగలిగింది విశ్వవిద్యాలయమునే నాఅభిప్రాయం వారికి పరిణామ సలహాలు ఇచ్చుటకు అమెరికాలాగా మాదిరి పరీక్షా కేంద్రాలను పెంటనే మద్రాసులో కూడా ఏర్పాటు చేయుట అవసరమని విద్యామంత్రి శ్రీమతి మాధవమీనన్ విన్నపాయంత్రం మాసేటుభవనంలో జరిగిన స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ మద్రాసు విశ్వవిద్యాలయ పట్టభద్రులకు సూచించారు

భవిష్యత్ ఎంత ఆమోదయంగా వున్నా, ముందుముందు ఎన్ని స్పర్థలను ఎదుర్కొనవలసియున్నా విద్యావంతులైనవారు వానికి తలమొగ్గకుండా ఎదుర్కొనాలని కూడా విద్యామంత్రి అన్నారు

ఈసంవత్సరం డిగ్రీలు పొందిన 8022 మందిలో 1578 గురు స్వయంగా డిగ్రీ తీసుకున్నారు అందులో విద్యార్థినులు 297 గురున్నారు ఈసంవత్సరం విద్యార్థులు ఎవరికోసారాలో వారు మంచిని డిగ్రీ తీసుకున్నారు మూడు లుగ విద్యార్థులు పేదికపరకు వెళ్ళి డిగ్రీతీసుకోవేవారు బహుమతులను పొందినవారు మాత్రం వేదికపద్దకువెళ్ళి స్వీకరించారు

స్నాతకోత్సవమునకు గవర్నరు శ్రీ భాగవన్ మహారాజా అధ్యక్షత వహించారు

విద్యామంత్రి స్నాతకోత్సవములో ఇట్లు చెప్పారు: డిగ్రీపొందటం అందులో ఈ విశ్వవిద్యాలయం డిగ్రీపొందటం గర్వించదగినవి విషయం అయినాభవిష్యత్ గూర్చి ఆలోచించుకున్నపుడుమీకుభయంగా వుండవచ్చు జీవితంలో ప్రవేశించే వారికి ఆ భయం తప్పదు ముందు ఎల్లాగనే ఆలోచించ వలసినదేగాని రోజులున్నాయి మేము చదివిన రోజుల్లో ప్రతిపట్టభద్రునికి ప్రభుత్వోద్యోగము దొరికేది డిగ్రీ అంటే రైలులో సీటు రిజర్వుచేసుకున్నట్లు వుండేది ఇప్పుడు పరిస్థితులు మారాయి ఉద్యోగాలు పెరిగాయి దానితోపాటు డిగ్రీలు పొందినవారి సంఖ్యకూడా పెరిగింది బాగోజుల్లో కంటె పట్టభద్రుల సంఖ్య బాగా పెట్లు కొనివున్నది ఏ విద్యావిధానమూ మనకు కొనలసిన వాళ్ళను తయారు చేయడు కొలంతో విద్యావిధానం కూడా మారాలి అందరూ ప్రభుత్వ ఉద్యోగం కొరకు ఎదురు చూడటం పోలేదు ఇంగ్లండులో మన దేశంలో కంటే పట్టభద్రులు తక్కువ అయినా ఆదేశం ప్రపంచ నాయకత్వం వహిస్తోంది. మనకు ఇంతమంది పుట్టినా అనేక శాస్త్రవిధేయాల్లో ఇతరుల మీద ఆధారపడవలసి వస్తోంది ఈ రకమైన జాస్యం వున్నంత కాలం మనం స్వతంత్రుల మయ్యామని చెప్పకొనుటకు వీలుండటంలేదు అనిపిస్తుంది స్వయం సమృద్ధి అనే మాటకు పలు పందర్భాలలో, పలు అర్థాలలో వినివుంటారు విజ్ఞానంలో స్వయం సమృద్ధి అయితేగాని ఏదేశాన్ని స్వయం సంపూర్ణ మనుటకు వీలులేదు ప్రభుత్వంలో పంటనే ఉద్యోగంలోకి రకపోవుట ఈ మాంద్యమునకు, అభివృద్ధికు కారణం కావచ్చును ఏమి చదివించాలో తల్లిదండ్రులకు, ఏమి చదవాలో విద్యార్థులకు తెలియక పోవటం వల్ల కళాశాలలు విశ్వవిద్యాలయాల్లో పట్టిడి ఎక్కువగా వుంది తల్లితండ్రులకు సలహా ఇచ్చేందుకు అమెరికాలో వలె పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయటకు పంటనే విశ్వవిద్యాయాలు పూనుకోవాలి కొంత కాలం ఒక విషయాన్ని పరిశ్రమచేసి హఠాత్తుగ అభిరుచి మార్చుకునే పరిస్థితులు వుండకూడదు విశ్వవిద్యాలయాలు యువకుల అభిరుచిని అభివృద్ధి చేయగలవు గాని, నిరుద్యోగాన్ని తీసివేయలేవు నిరుద్యోగం పోవుట పరిశ్రమలలో వాణిజ్య రంగాలలో మార్పులు రావాలి, అందుకు ప్రయత్నాలు జరుగుతూ వున్నాయి జీవితి పద్ధతులు మారినగాని అది సాధ్యంకాదు అందుకు సంఘం యొక్క సహకారం కావాలి ఇందుకు ప్రభుత్వం మీదనే ఆధారపడితే లాభం ఏమీవుండదు ఏది ఉత్తమమో, ఏది మంచిదో తెలుసుకొనినగాని జీవితంలో కచ్చి స్పర్థలను జయప్రదంగా ఎదుర్కొనలేరు అనుభవంవల్లకొంత విజ్ఞానమంతస్తుంది గాని పరిపూర్ణ జ్ఞానంకాదు ఉత్తమ మార్గాన్వేషణలో కొంత అసంతృప్తి కలుగకమ్మను జేజాంతులు పోతించే తృప్తిఅంటే మాకు ఆశ్చర్యం కలుగకమ్మ తృప్తిఅంటే వచ్చినదానన్నల్లా పుచ్చుకోవడం, పరిశీలించకుండా శిరసావహించటం అయితే అదిఆదరణయోగ్యంకాదు మనిషి యొక్క అభివృద్ధిని ఆటంచేసే తృప్తి ప్రమాదమైంది మన జేజాంతులు పోతించిన తృప్తి అంటే మంచి చెడ్డలను విచక్షణ చేయుటయని నా అభిప్రాయం విద్యార్థులు సంఘటితమను అలజడుచుకోవాలి సంఘీ భావంలేనికి జాతీయతే నిలబడదు అవిద్య, అజ్ఞానంవల్లనేకత్వమునకుకొంత చిక్కు వస్తోంది విద్యావంతులైనవారు అవిద్యావంతులైన సోదర జనమును అక్షరాస్యులుగ చేయాలని అన్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 23: పీపీయు రాష్ట్రంలో 12 లక్షల మందికి పైగా ఆకలికి ఉపశమనం ఆహార ధాన్యాలు ఇవ్వబడుతున్నాయి.

నెహ్రూపై గుజరాత్ కాంగ్రెసు వాదుల విశ్వాసం

కాంగ్రెస్ మహాసభ జరగాలని సూచన

అహమ్మదాబాదు, ఆగస్టు 25 'కాంగ్రెస్ నాయకత్వం విషయమై ఏ ఐ సి సి నిర్ణయం చేయజాలదు కాంగ్రెస్ బహిరంగ సమావేశం మాత్రమే ఇట్టి నిర్ణయం చేయవలివుంది కనుక కాంగ్రెస్ మహాసభ ప్రత్యేక సమావేశాన్ని జరపాలి' అని గుజరాత్ కాంగ్రెస్ ప్రతినిధులు అరడజనుమంది ఒక ప్రకటన చేస్తున్నారు ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో దేశమును పరిణామ మార్గమున పయనగల వాడు ఒక్క పండిత నెహ్రూగారు మాత్రమే అయనపేక్ష ఈ సమయమున అత్యవసరము ఏ ఐ సి సి లో గుజరాత్ ప్రతినిధులు నెహ్రూ నాయకత్వములో సంపూర్ణ విశ్వాసము పెల్లడించి దేశమును మహాపదనుండి రక్షించాలని కోరుతున్నాము' అని ఈ కాంగ్రెస్ ప్రతినిధులు తమ ప్రకటనలో పేర్కొన్నారు

మిశ్రా ప్రకటనకు అసమ్మతి

న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఢిల్లీ ప్రముఖ కాంగ్రెస్ వాదులు 6 మంది ఒక ప్రకటనచేస్తూ విన్ను మధ్యప్రదేశ్ హోంశాఖామంత్రి శ్రీ డి పి మిశ్రా గారు చేసిన ప్రకటనను తీవ్రంగా విరసిస్తున్నారు జాతి నాయకుని అగౌరవపరిచే వారి కార్యకలాపాలను అరికట్టడానికి సమర్థమైన చర్యలను తీసికోవాలని ఈ ప్రముఖ కాంగ్రెస్ వాదులు ప్రజలను ప్రార్థిస్తున్నారు

'నెహ్రూ నియంత కాదు'

పి సి శర్మ: ఉన్నతుడు, ఉదారుడు, కడుజాతీయుడు, విజ్ఞానవంతుడు అయిన ప్రధాని పండిత నెహ్రూగారు నియంత ఎన్నటికీ కాజాలరని పార్లమెంటు సభ్యుడు పండిత కాలకృష్ణ శర్మగారు శ్రీ డి పి మిశ్రా విన్న చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ చెప్పుతున్నారు.

"పండిట్ నెహ్రూను నియంత అన్నవారు తమ తుచ్ఛ పరిపాలనను వెలుబుచ్చుచున్నారని నా ప్రాణి నెహ్రూ అసమర్థు డగుటవల్ల తన నాయకత్వానికి బోధం యివ్వాల్సిందని ప్రభుత్వంవారినుండి జీతం పుచ్చుకొంటున్న కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన సమావేశకర్తను కోరారని మిశ్రాగారు ఆరోపణ చేశారు కాంగ్రెస్ అధ్యక్షుడుగూడ అసమర్థుడగుటవల్ల తన నాయకత్వానికి బోధం యివ్వాల్సిందని ప్రభుత్వ ఖజానా నుండి జీతం పుచ్చుకొంటున్న ఒక హోంశాఖామంత్రిని అర్థించాడని తెలుసు అరోపణ చేయకమ్మనా?" అని శర్మగారు కడుసుకుంటున్నారు

తనపై విశ్వాసప్రకటన విషయమై పండిత నెహ్రూగారి కేమీ తెలియదని శ్రీ శర్మగారు చెప్పుతూ జాతి నాయకుని మిశ్రాగారు తూలనాడుట అప్రశస్త మంటున్నారు

"నెహ్రూ నాయకత్వమే శరణ్యం"

ప్రముఖుల ప్రకటనలు

మద్రాసు, ఆగస్టు 22 "కాంగ్రెసుకు ప్రజలతో సంబంధం పోయినదనటానికి యెట్టి సందేహములేదు కాని ప్రజానురాగపాత్రుడైన ఒక్క వ్యక్తి నెహ్రూయే అయినే ప్రజాభిప్రాయాన్ని త్రిప్పగలవర్తమర్థుడు నెహ్రూ తప్ప కాంగ్రెసులేదు కాంగ్రెసుకు జయం కలగాలంటే పండిత నెహ్రూ నాయకత్వాన్నే పని చెయ్యాలి" అని మద్రాసు మాజీ మంత్రి శ్రీ భాష్యం గారు తెలుపుతున్నారు కాంగ్రెసు అధ్యక్షు పదవి, ప్రధాన మంత్రిపదవి ఒక్కరి చేతులోనే ఉండజాలనీ అన్నారు ఎన్నికలకు కాంగ్రెసు దరఖాస్తుల లేదీలను వాయిదా వేయాలన్నారు

అన్నాప్రగడ కాశీశ్వరరావుఎంఎల్ ఎ గారు ఇట్లా తెలుపుతున్నారు - నెహ్రూలేని కాంగ్రెసు ఇప్పుడు నిలవజాలదు నెహ్రూను తొలగించి నాయకత్వాన్ని నిలుపుకుందామని ఎవరన్నా పుట్టచేద్దామనుకుంటే అది శుద్ధభ్రమే కాగలదు నెహ్రూలేని కాంగ్రెసు మళ్ళా బలిసిన జాతకులను విశేషం ఉన్న వారంతా నెహ్రూ నాయకత్వాన్నే స్వీకరిస్తారు"

అయ్యదేవర కాళేశ్వరరావు ఎంఎల్ ఎ గారు ఇటులు చెప్పుచున్నారు:- "గాంధీగారు బ్రతికి ఉండగానే తనకు వారసుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూ అని మూడ్రదృష్టితో చెప్పి ఉన్నారు అది యథార్థమైనదే ఉన్నది కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు మనకేకాలాన్ని సురక్షితంగా ఉంచినది పండిత జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వమే అయితే కాంగ్రెసు పంక్తిలో స్వార్థపరత్వము, స్వలాభాపేక్ష, అధికారవాంఛ, లంచగొండితనం మొదలైనవి ప్రవేశించి దీన్ని కొంతవరకు పక్కదెట్టినవి వీటన్నిటినీ పోగొట్టి కాంగ్రెసును పవిత్ర పంథాను ప్రకాశవంతము, తేజోవంతం గాను చేయవలెనంటే పండిత నెహ్రూ నాయకత్వమే శరణ్యం కాంగ్రెసు పంక్తి బలపరిచినగాని కాపవదళులు గాని మంత్రివర్గాలు గాని బలపడవు. అని కాంగ్రెసు ఆదర్శాలను అనుసరించ కలిగి నాలాంటివు నెహ్రూ నాయకత్వాన్ని అందరమూ బలపరచవలెనని నేను కోరుతున్నాను"

ఎన్నికల తర్వాత ఆంధ్రరాష్ట్రం అసలేరాదు

తిరుపతిలో స్వామీసీతారాం ప్రసంగం

తిరుపతి ఆగస్టు 23 ఆంధ్రరాష్ట్ర ఆందోళన ఎన్నికల తదనంతరం అరంభింపరాదా, అని పత్రికా విలేఖరి వేసిన ప్రశ్నకు సమాధానం యిస్తూ స్వామీసీతారాం యిలా అన్నారు "1936, 46 లలో తియ్యారైన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలలో భాషా రాష్ట్ర విభజనగూర్చిన వాగ్దానాలు పున్నాయి, ఆవాడు అని ఎంతి వరకు నెరవేరాయో, యిప్పుడు 1951 ఎన్నికల ప్రణాళికవల్ల కూడా ఎన్నికల తదనంతరం ఆవాగ్దానాలు అంతేవరకే నెరవేరుతాయి

"రాబోయే ఎన్నికలలో అభ్యర్థులు వక్తృత్వాలు పోటీలు సంపాదించటానికి తమ పూర్వ ప్రవర్తన ఎటువంటి పరిణామాలు కార్యక్రమాన్ని విన్నవించాలి. ఎన్నికలలో గెలుపొందినవారు తెలుగు ప్రతి పాదనాన్ని పొందుటకు తమ పదవి విషయమై సంజాయిషీ యిచ్చుకోవలసి వస్తుంది అందుచేత పరిపాలన ఆయా ప్రాంతీయ భాషలలో విధిగా జరుగవలసిన అవసరము న్నది శాసనాలూ పరాయి భాషలలో పరిపాలనా యంత్రాన్ని నడిపించుకోవటానికని వందలాది పెద్ద జీతగాళ్లను మనదేశం భరించలేదు తక్కువ వ్యయంతో ఎక్కువ సమర్థనీయంగా పరిపాలన జరపటమే పరోపకారయోగం

"30 ఏండ్లుగా కాంగ్రెసు చేస్తున్న వాగ్దానాలను యీవాడు నెరవేర్చి, తన పదవు కొపాడుకో వలసిన పరిస్థితి వచ్చింది. ఆంధ్రులలో సంబంధించి నంతవరకూ, ఎన్నికలలోగా ఆంధ్రరాష్ట్ర విభజన జరిగితే, కాంగ్రెసు విజయం తథ్యమని నేను చెప్పగలను రాష్ట్ర విభజన జరుపటంలో జాప్యం చేసినా, కాయిదా చేసినా, యీవాడు కాంగ్రెసును ఎదిరించే వారికందరికీ నుంచి అవకాశం కల్పించినట్లవుతుంది ఆంధ్రరాష్ట్ర విభజనే భాషాప్రయుక్త రాష్ట్ర విభజనకు ప్రాతిపదిక కాగలదు నేను యీ విషయాన్ని ఆంధ్రానంద యాత్రలోని ప్రతి దశయందు విస్పష్టం చేస్తూనే వున్నాను. ఇంకా ఘోర వుద్యమం పట్ల అనుమానాలుఎవరికయినా మిగిలివుంటే, అట్టివారి విషయంలో నేనూ చేయగలిగేది యిక ఏమీ లేదు" (స్వ వి,)

రాష్ట్ర సాధనకు దేశవ్యాప్త సత్యాగ్రహం

ప్రకాశంగారి సృష్టీకరణ

గుంటూరు, ఆగస్టు 24: ఆంధ్ర కిసాన్ సుజూరీ పార్టీ నాయకుడు టంగుటూరి ప్రకాశంపంతులుగారు నిన్న మధ్యాహ్నం ఇక్కడ గుంటూరులో స్వామి సీతారాంగారిని కలుసుకొన్న పిమ్మట రాష్ట్ర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమను స్వప్నము గురించి ఉద్యమాన్ని గురించి వారితో చర్చించారు. రాష్ట్ర నిర్మాణానికి భారత ప్రభుత్వం యే విధమైన చర్య తీసుకోనిపక్షంలో దేశవ్యాప్తంగా సత్యాగ్రహం చేయడం తప్పనిసరి అని ప్రకాశంగారు స్వామి సీతారాంకు స్పష్టపరిచినట్లు తెలుస్తున్నది సీతారాంను కలుసుకొనుటకు ప్రకాశంగారు ప్రత్యేకంగా కాకినాడలో గూడూరు వచ్చారట

స్వామి సీతారాం, వారితోపాటు, ప్రాయోపవేశం కొనసాగిస్తున్న శేషి బసవపతిరావు, రామలింగారెడ్డి, తుమ్మల బసవయ్య, ఆయన భార్య దుర్గాంబ, పంపట్కుమార్, మద్దులేటి, ప్రభృతులు, తిరుపతినుంచి గతరాత్రి యిచటికివచ్చారు వీరందరికీ రైల్వేస్టేషన్ వద్ద శీరం సుబ్బారావు, సి హెచ్ భాస్కర్, మొదలగువారు కన్నీళ్లతో మంచి స్వాగతమిచ్చారు ఆమంచర్ల బసవపతిరావుగారు గూడా స్వామిజీ పరివారంతో వచ్చారు సీతారాంను వారి బృందమును, జాట్‌మిల్లువద్ద ఉన్న పున్నయ్యగారి యింటికి తీసుకొనివెళ్లారు

ముఖ్యమంత్రి లేఖ పార్లమెంటులో నెహ్రూ ప్రకటన, దిల్లీ దృష్ట్యా మీ నిర్ణయంలో యేదైనా మార్పు వస్తుందా అని మా విలేఖరి స్వామి సీతారాంను అడుగగా, మార్పేమీ ఉండదని వారు చెప్పారు 29 తరకు వీరంతా యిక్కడ ఉండి, 30 న తేదీన నిరాహార వ్రతం ప్రారంభిస్తారు ఇదట భారత పౌరులు వీరికి తమ పరిచర్య చేస్తున్నారు

బులుసు సాంబమూర్తిగారు యీ ఉదయం యిటికివచ్చి స్వామి సీతారాంతో మాట్లాడి ఉన్నవ లక్ష్మీనారాయణగారు గూడా స్వామి సీతారాంను కలుసుకుని ముందు కార్యక్రమాన్ని సరించి తర్కించారు. (స్వ వి)

స్వామి సీతారాం, వారి బృందము యీ ప్రాయోపవేశం ప్రారంభించి యిరవైటికి 9 రోజులు పిరంతా బలహీనంగా ఉన్న, ఉల్లాసంగా నే కన్పిస్తున్నారు

ఆంధ్రరాష్ట్రప్రతికూల తీర్మానం

తిరుపతి, ఆగస్టు 23: 'తిరుపతి హోరస్' యూనియన్ శాఖ యీ 18 వ డి హెచ్ హెచ్ స్కూలు హాలులో జరిగిన సభయందు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్యాయతను గూర్చిన తర్క సరళి జరిగింది ఆంధ్రరాష్ట్ర ప్రస్తావన తీర్మానం వీగిపోయింది.

'పులిచింతల ప్రాజెక్టు ఆచరణ సాధ్యంకాదు'

మద్రాసువర్తిత్వఅభిప్రాయం

మద్రాసు ఆగస్టు 24 పులిచింతల ప్రాజెక్టు విషయమై మద్రాసు ప్రభుత్వం తన అభిప్రాయాన్ని పొందుపరుస్తూ కాపవ పథ్యులకు ఒక ప్రకటన ను అందజేసింది

"ప్రస్తుతం విమర్శకులు అంటున్నట్లుగా, ఈ ప్రాజెక్టు నిర్వహ

జాతకం ఉచితం

ఏ వస్త్రం పేరైనా మీకు పత్రికలు ప్రాపేడ్ అయినా మాకు పంపితే ప్రేమ ఆరోగ్యం పరిక్ష రక్షణ అర్థమైన పద్దతి కోర్టులు కంపోజు మొదలైన విషయాలలో 12 పెంటు జాతకం పంపెదము అన్ని కష్టములను పోగ్రాంతి. మీకు మంజీవితం సమర్పుగు "గుడ్ లక్ రింగ్" ఉచితంగా పంపుతాము

MAHAMUNI JOTISH ASHRAM
(A P M) Putlighar Amritsar

నేటినుండి 23-వ వారము

మద్రాసు సెలెక్టులో
దీదర్

నర్గీస్, అశోక్ కుమార్, దిలీప్ కుమార్, నిమ్మి, యాకూబ్ నటించిన చిత్రం

ఆదివారమువరకు రోజూ 3 ఆటలు
ఇతర రోజుల్లో 2 ఆటలు
పిటలో శ్రేష్ఠమైన చిత్రమని ఏకగ్రీవముగా అంగీకరింపబడినది.

కావలెను

క్లబ్బోర్డు ఆఫీసు, గుంటూరు

దిగువ ఉద్యోగములకు

15-9-51 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి నియమింపబడిన అభ్యర్థులకు లోకల్ బాడీస్‌కు వర్తించు పెన్షన్లు ప్రకారము జీతము యివ్వబడును అదనముగా డియర్ నెస్ అలవెన్సు యివ్వబడును

(1) బి ఇడి టీచర్లు రు 75-5-145
(2) బి. ఇడి ఉద్యోగములలో పని చేయుటకు గ్రాడ్యుయేట్టు-రు 65/-
(3) బి ఇడి ఉద్యోగములలో పని చేయుటకు తప్పిపోయిన గ్రాడ్యుయేట్లు-రు 45/-
(4) హాస్టల్ హోండులో హైయర్ గ్రేడు కలిగిన కమర్షియల్ ఇన్‌స్ట్రక్టరు - రు 50-2-90)
(5) తెలుగు పండితులు "భాషా ప్రవీణ" (రు 40-1-60)
(6) ఇంజనీరింగ్ ఇన్‌స్ట్రక్టర్లు ఎల్ ఇ ఇ లేదా ఎల్ ఎం ఇ, కనుసగా 8 సంవత్సరాలు, 1 సంవత్సరం ప్రాక్టికల్ అనుభవముతో - (రు 75-5-145)
(7) అగ్రికల్చరల్ ఇన్‌స్ట్రక్టర్లు బి ఎస్ సి అగ్రికల్చర్ - 100-5-140 ఇ బి 10-220
(8) వడ్రంగము, లోహపాలు చేయుట, రాళ్లు కోయుట, ఆట బొమ్మలు చేయుట, పేము పని, ఆటోమోటివ్ మెకానిక్ ఇండస్ట్రియల్ స్కూళ్లలో పని చేయుటకు ఇన్‌స్ట్రక్టర్లు.

(అయావృత్తి పనిలో ఇండస్ట్రియల్ స్కూల్ లేదా లేదింగ్ సర్టిఫికెట్టు కలిగియుండి, రికగ్నైజు కాబడిన వర్క్షాపులో కనీసము 2 సంవత్సరములు ప్రాక్టికల్ ట్రెయినింగు పొందియుండవలెను. వయస్సు 28 సంవత్సరాలు లేదా స్థానికభాషలలో కోవిదుడగల సామర్థ్యముతో 10 సంవత్సరములు స్కూలు పాస్కుగా అనుభవము కలిగియుండవలెను)

మూడు లు డియర్ నైస్ అలవన్సుతో జీతము స్కేలు రు 50-3-80

(9) డ్రాయింగు మాస్టర్లు ఫ్రీ హాండ్ లోను జ్యామెట్రికల్ డ్రాయింగులోను హైయర్ గ్రేడు, డ్రాయింగులో హైయర్ గ్రేడ్ టి టి సి
10) ఫీజికల్ ట్రెయినింగు ఇన్‌స్ట్రక్టర్లు-వై ఎం సి- ఏ (లోయర్ గాని హైయర్ గాని)
(11) సెకండరీ గ్రేడ్ ట్రెయినింగు అయిన టీచరు - హరిజనులు, మహమ్మదీయులు, వెనుకబడిన బ్రాహ్మణేతర హిందువులు
(12) హిందుస్థాని టీచర్లు- ప్రచారక్ డిప్లమా హోల్డర్లు
(13) షేపి, వ్యవసాయము, కొయ్య పనిలో క్రాఫ్టు యిన్‌స్ట్రక్టర్లు

మరి: దరఖాస్తుదారులు తమదరఖాస్తులను సరాసరి దిగువ పంతికము దారునకు పంపి, పదరు కాపీలను గుంటూరు వార్డు, గుంటూరు, గుంటూరు పోస్ట్, బాపట్లలోని డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్లకు పంపవలెను

ఎన్ వెంకటేశ్వర్లు,
20 8-51 ప్రెసిడెంటు

'జి ఐ. పి. యస్.యస్. రైల్వేల విలీనం'

వాయిదా వేయమని సంస్థాన రైల్వే యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 28 యావత్తు నిజాం రాజ్యలో రేల్వులో పనిచేస్తున్న జి ఐ పి రైల్వేలో యస్ యస్ ఆర్, బిరిజాన్ని వాయిదా వేయమని యస్ యస్ ఆర్ ఉద్యోగుల యూనియన్ కేంద్ర కార్యనిర్వాహక వర్గంవారు విజ్ఞప్తి చేశారు రైల్వే మంత్రివర్గపు రాయబారం పట్టి వారికి పంపి చెప్పి ఈపని చక్కబెట్టుకోవడానికి శ్రీ యస్ యం జయసూర్య (అధ్యక్షుడు), బి యస్ మల్లికార్జున రావుగారు (కార్యదర్శి), మరి ముగ్గురితో ఒక కమిటీకూడా ఏర్పాటు చేశారు

ఇదివరలో అనుకున్న ప్రకారం ఈరైల్వే మూసివేతలో కలిసిపోవడమే తమపని, వెనుకటి నిర్ణయం మార్చుకోవలసిన అగత్యమే మీ యిప్పుడు కనుపడదనీ యూనియన్ వారు అభిప్రాయం పలికిచ్చారు

ఇప్పుడెలాగూ సమ్మె వాయిదా పడింది కాబట్టి, రైల్వే ఆవరణలో పభలు జరుపరాదంటూ ఆమధ్య జారీ చేసివుండిన నిషేధాజ్ఞను రద్దుచేయవలసిందిగా కూడా సభవారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

ప్రభుత్వంవారి అర్జీ కొట్టివేత

సికిందరాబాదు, ఆగస్టు 21 ఒకానొక హత్యకేసులో నిందితులైన తిమ్మప్పగాడినూ, మరి 27 మంది నీ క్రింది కోర్టువారు విడుదలచేయగా, అందుపై పనంస్థాన ప్రభుత్వంవారు పెట్టుకొన్న దరఖాస్తును హైదరాబాదు హైకోర్టు డివిజన్ కొంచివారు నేటిదినం కొట్టివేశారు

ఈతిమ్మప గొడ అనే అతను 1948 మార్చిలో మరి 27 మంది గ్రామస్థులతోకలిసి, కారుణమైన ఆయుధాలు ధరించి రాయమారు జిల్లాలోని చిక్ బంగి గ్రామానికి వెళ్ళి ఏదో భూ మితగాదాలో చిక్కుబడ్డ ఆరుగురు కార్మికులను హత్యచేశారని ప్రాసిక్యూషన్ కథనం

నిందితులు ఈనేరం చేసి వారపేందుకు తృప్తికరమైన సాక్ష్యం లేదనీ, అవలు ఆ నేరం జరిగినట్లు నెప్పబడుతున్న సమయంలో తాము గ్రామంలోనే లేమని నిందితులు చెసిన వాదాన్ని ఆమోదించి క్రింది కోర్టువారు నిందితులందరినీ వదలి వేశారు

ఈ క్రిందికోర్టు తీర్పునే హైకోర్టువారు ఖాయపరిచారు

చేనేత కాంగ్రెసు అధ్యక్షులు

హైదరాబాదు, ఆగస్టు 18 హైదరాబాదు సంస్థాన చేనేత కాంగ్రెసుపక్ష కొండ లక్ష్మణగారు అధ్యక్షులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి

క్రీడారంగం

మద్రాసుస్టేట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిపు

సింగిల్సులో జయంత్ గెలుపు

మద్రాసు, ఆగస్టు 24 మద్రాసు స్టేట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్పునందు నిన్న సాయంకాలం సెంట్రల్ టేబిల్ హాలులో పైనలు ఆటలు జరిగినవి సీనియర్ సింగిల్సునందు కె జయంత్, టి తిరువెంకడెంను ఓడించెను. స్కోరు 21-18, 22-20, 21-19 డబుల్సునందు కె జయంత్, ఆర్ భండారీలు టి తిరువెంకడం, కె వి ఎస్ రావులను ఓడించారు స్కోరు 21-19, 21-28, 22 20, 21-12 స్త్రీలు సింగిల్సునందు మిస్ పయాదీ ముల్లా మిసెస్ విజయ రాజగోపాలన్‌ను ఓడించెను స్కోరు 19 21, 19 21, 22-20 21 9, 21-17 మిక్సెడ్ డబుల్సునందు మిస్ పయాదీ ముల్లా, ఆర్ భండారీలు, మిస్ ఎ రుక్మిణి, వి శివరామన్‌లను ఓడించారు స్కోరు 24-22, 20 22, 21-12, 21-16

ఇంటర్ కాలేజి టెన్నిస్ లీగు

మద్రాసు, ఆగస్టు 24: ఇంటర్ కాలేజి టెన్నిస్ లీగునందు నిన్న సాయంకాలం, మద్రాసు మెడికల్ కాలేజి, వివేకానంద కాలేజిని 2-1 ఆటలతో ఓడించింది

ఐ ఎ ఎఫ్ షీల్డు ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 24 ఐ ఎ ఎఫ్ షీల్డు ఫుట్ బాల్ టూర్నమెంటునందు నేడు తూర్పు పంజాబు జట్టు, బర్మా పూర్ యునైటెడ్ జట్టును 8-1 గోలులతో ఓడించారు గోహాటి మెమోరియల్ క్లబ్బు జట్టు డల్‌హౌసీ జట్టును 8-1 గోలులతో ఓడించారు

ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్

ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఫుట్‌బాల్ టూర్నమెంటు యీసంవత్సరం కటక్‌లో సెప్టెంబరు 15 నుండి జరుగుతుంది ఇందివరకు ఉత్కళ్, మైసూరు, మద్రాసు, బొంబాయి, నాగపూర్, సీలోను, పూనా, ఉస్మానియా (గత సంవత్సరం యీ టూర్నమెంటులో ఛాంపియన్సు), ఆంధ్ర, తిరువాన్కూరుల నుండి దరఖాస్తులు వచ్చినవి

మద్రాసు టెన్నిస్ లీగ

మద్రాసు, ఆగస్టు 24 మద్రాసు టెన్నిస్ లీగ్ నందు నిన్న మద్రాసు జంఖానా క్లబ్బు, పేరీ బై ఎం సి ఎ ని 8-1 ఆటలలో ఓడించింది

'జీహాద్ కేకలకు కాశ్మీర్ ముస్లింలు భయపడరు'

హైదరాబాద్ సభలో డా॥ కిచ్లూ అభిభాషణ

హైదరాబాదు, ఆగస్టు 21: కాశ్మీరువివాద ఇకమీదట ఇండియా, పాకిస్తాన్ ఈ రెండింటికి మాత్రమే సంబంధించిన తగాదా కాదనీ, అది ముగ్గురికి సంబంధించిన వివాదమనీ అంగ్లో-అమెరికన్ కక్షిలో ఒకటి అందులో కాలుంచగోరుతున్నదనీ అఖిల భారత శాంతి సంఘ అధ్యక్షుడైన డాక్టరు సైఫుద్దీన్ కిచ్లూగారు ఇవాళ సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు

కాశ్మీరు వివాద శాంతియుత పరిష్కారంలో జరుగుతున్న జాప్యానికి పాకిస్తానూ, ఈ అంగ్లో-అమెరికన్ కక్షి ఈ రెంటే ప్రజల కారణమనీ, శాంతియుత పరిష్కారమే తమకు వాంఛితమైతే కాశ్మీరులోని తన సేనలను పాకిస్తాన్ వెంటనే తీసివేసి, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ప్రజాభిప్రాయం తీసుకోవడానికి అవకాశం కల్పించవలెననీ జేహాదు కేకలుగాని, మతోన్మాద ప్రకటనలు గాని కాశ్మీరు ముస్లిములను కించిత్తయినా కదిలించ లేదనీ, కాశ్మీరులోని అన్ని మతాలవారూ ఒక్క తాటిపంట పడుతున్నారనీ, అందరూ కూడా ఇండియాతో చేరిపోవడానికే మనపారా ఇష్టపడుతున్నారనీ కిచ్లూగారు చెప్పారు

భారతీయ ముస్లిముల భవిష్యత్తు

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలరు ఉద్బోధ

హైదరాబాదు, ఆగస్టు 28 ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సెలరగా అలీయావరజంగారు యిలా అన్నారు ఇవాళ్లిని ముహమ్మదీయులకు అక్కడ ఉండడానికి ఎంతభయం లేదో, భారత దేశంలో వుండే ముహమ్మదీయులకు కూడా అంతే నిర్భయంగానే ఉండగలదు ఇక్కడ నివసిస్తున్న ముహమ్మదీయులు ఇక్కడ నేఉండి వృద్ధిలోకి రావలసిందేగాని కమక అవిధేయులై మరదు కేవలం పాకిస్తాను పంథాయాత్మకుల ముసుగుక్రింద వీలు లేదు. నెహ్రూ జాయకత్వమువ మనము శిరసావహించి అయనకే అనుసరించాలి మనభవిష్యత్తు మన అభ్యుదయము ఈ దేశములోనే ఉంది ఇటీవల 14 మంది భారతీయ జాయకులు డాక్టర్ ఫ్రాంకు గ్రాహాంగారికి ఒక విజ్ఞప్తిని సమర్పించారు ఆ విజ్ఞప్తిని గురించి జాళ్యనిస్తూ యిటీవల పాకిస్తాను విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్‌గారు చెప్పిన విషయములను విమర్శిస్తూ అలీయావరజంగారు పైరీతిగా చెప్పారి

హైద్రాబాదులో రాజేన్ బాబు కార్యక్రమం

హైదరాబాదు, ఆగస్టు 21 ఇండియా అధ్యక్షుడు డాక్టరు రాజేంద్ర ప్రసాదుగారు రేపు 29 వ తేదీనాడు ప్రత్యేక విమానంలో ఇక్కడికి రాలోతున్నారు ఘలక్నూమా రాజవసగదులో వారు బసచేస్తారు ఆదే సాయంత్రం నిజాం రాజప్రముఖ్ గారు రాజేంద్ర బాబుగారి దర్శనం చేసుకొంటారు ఆటుపిమ్మట రాజేంద్ర బాబుగారున్నూ మర్యాదకై నిజాంగారి యింటికి వెళ్లి వస్తారు 30-వ తేదీ ఉదయం ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ప్రత్యేక హ్మాతకోత్సవం పన్నూ వేళ పరిచి రాజేంద్ర బాబుగారికి 'డాక్టర్ ఆఫ్ లాస్' అనే గౌరవ పట్టం సమర్పిస్తారు ఆరాత్రికి జూబిలీహాలులో వారి గౌరవార్థం పెద్ద విందు జరుగుతుంది 31-వ తేదీ ఉదయం హైదరాబాదు, సికింద్రాబాదు కార్పొరేషన్లవారు రాజేంద్ర బాబుగారికి సమష్టిగా సత్కారపత్రం సమర్పిస్తారు ఆ సమావేశం ఘనతైజాబంలో జరుగుతుంది ఆ సాయంత్రం ప్రభుత్వంవారు ఆయనకు తోటవిందు చేస్తారు సెప్టెంబరు 1-వ తేదీనాడు రాజేంద్ర బాబుగారు బోరంగాబాదువెళ్లి అజంతా ఎల్లోరా గుహలు చూస్తారు ఆదే సాయంత్రం బోరంగాబాదులో సిద్ధార్థకళాశాలకు శంకుస్థాపనచేస్తారు మరుసటిరోజంతా అజంతాలో గడుపుతారు 8-వ తేదీనాడు ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లిపోతారు

60 బస్తాల ఆహారధాన్యం పోలీసులవశం

వరంగల్, ఆగసు 22 నేడు దామాపు 60 బస్తాలఆహారధాన్యం పోలీసు ఉన్నతోద్యోగులకు స్వాధీన పరచబడింది స్థానిక అమూల్ యూనియన్ అధ్యక్షు, కార్యదర్శులు, (వెలగందుల వైకుంఠం, యం యా దగిరిగార్లు) నిన్న రాత్రి కరీంనగరుకు కెం 134 లారీలో ఎగుమతి చేయబడుతున్న దామాపు 80 బస్తాల గోధుమలను పట్టుకొని యుండిరి యీ సందర్భంలో గావించిన పరిశోధనల ఫలితంగా దామాపు 25 బస్తాల జొన్నలు, కొన్ని బస్తాల బియ్యం స్థానికవర్తకుల లిద్దరి ఇండ్లలో పట్టుబడినట వంగతి జిల్లా కలెక్టర్, రాజవాడేగారికి తెల్పబడింది, పోలీసు ఉన్నతోద్యోగులీ ధాన్యాన్ని స్వాధీన పరచుకొన్నట్లు తెలుస్తున్నది

కర్నూలు మున్సిపాలిటీకి జిల్లాబోర్డు ఋణం

ప్రభుత్వ నిరాకరణపై పురపాలక సంఘ పునరభ్యర్థన

కర్నూలు, ఆగస్టు 19 పురపాలక సంఘ సభ్యులు యిటీవల నైజాం మహబూబ్ అలీఖాన్‌గారి అధ్యక్షతను అత్యవసర సమావేశం జరిపారు ఈ మునిసిపాలిటికి రైల్వే స్టేషనుండి 2 లక్షల రూపాయలు అప్పుగా ఇవ్వటానికి జిల్లాబోర్డు వారు అంగీకరించి వున్నప్పటికి ప్రభుత్వం అందుకు ఆమోదించ లేదు ప్రభుత్వంవారిని తమ యీ నిర్ణయమును పునర్విమర్శించి అప్పు మంజూరు చేయ వలసిందని కోరుతూ పురపాలక సంఘంవారు ఒక తీర్మానంచేశారు గత నెల 2 వ పురమందిరంలో సంభవించిన అగ్నిప్రమాదానికి బాధ్యులైన వారిని పట్టుకోవటానికి వీలుకాలేదని ఈ కేసును "కనిపెట్టని కేసుగా" పరిగణించవలసివున్నదనీ జిల్లా పోలీసులు మునిసిపాలిటికి తెలియజేశారు ఆ లేఖను పురపాలక సంఘంవారు రికార్డు చేశారు రు 2828-15-0 ల పొమ్ము అపహరించినట్లుగా నేరమారోపించబడిన మునిసిపల్ హైస్కూలు సమస్తా విషయమై పోలీసులాఖ వారివద్ద నుండి బదులు వచ్చేవరకు, ఎట్టిదర్యాప్తీసుకోరాదని తీర్మానించుకొన్నారు స్వ వి

కర్నూలు యువకుని నిరాహారదీక్ష

కర్నూలు, ఆగస్టు 18: ఈ పట్టణంలో ప్రబలిన కొడిజం నిర్మూలనకై యీ పూరి యువకుడు ఎస్ చంద్రశేఖరంగారు యీ 16 వ అమరణ నిరాహారదీక్ష వహించారు తమ యీ సంకల్పాన్ని లోగడనే అధికారులకు తెలిపివున్నారు. పోలీసులాఖవారు ఐ పి సి 110 ఎఫ్ సెక్షను క్రింద 11 మందిని కాడీలుగా ఎంచి వారిపై ఛార్జిషీటు దాఖలుచేశారు పురప్రముఖుల సలహాపై చంద్రశేఖరంగారు తమదీక్షను విరమించారు.

(స్వ వి)

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుల ఎన్నిక

గిద్దలూరు, ఆగస్టు 17: ఇక్కడ చేసిన జిల్లా కాంగ్రెసుకమిటీ, ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యుల ఎన్నికలో దిగువ పేర్కొన్నవారు ఎన్నికైనారు

పి కాలిరెడ్డిగారి రాజీనామావల్ల కలిగిన - ఆర్తపాడు శాసనసభ్యత్వ నియోజకవర్గంనుంచి ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యత్వానికి ఎర్పడ్డ ఖాళీస్థానానికి పి కోటయ్య నాయకుడుగారు ఎన్నికైనారు వీరికి 78, వీరితో పోటీచేసిన వారికి 0 ఓట్లు వచ్చాయి

పి రామిరెడ్డిగారి రాజీనామా ఫలితంగా గిద్దలూరు నియోజక వర్గంనుంచి ప్రదేశ్ కాంగ్రెసుకమిటీ సభ్యత్వానికి ఎర్పడ్డ ఖాళీస్థానానికి అల్లూరి సుబ్బారెడ్డిగారు ఎన్నికైనారు

జిల్లా కాంగ్రెసుకమిటీ సభ్యత్వాలు: పసుపులపాడు నియోజక వర్గంలో అధ్యక్షులు టి వెంకటసుబ్బారెడ్డి, ఎన్ వెంకట సుబ్బారెడ్డిగార్లు యిద్దరికి సమానమైన వోట్లు పడినందున ఎవరికి ఎన్నికైనట్లు పరిగణించక ఆ స్థానాన్ని ఖాళీగా వదిలివేశారు త్రురి మెళ్ల-ఆకేపాడు: అల్లూరి సుబ్బారెడ్డిగారుఎన్నికైనారు కిష్టంపెట్టి పల్లి—ముద్దలపాడు - కంటా కామకృష్ణయ్య నాయుడు, పంజీకరావుపేట - గడికోట: బిట్టా వెంకటసుబ్బయ్య, పదలకుంటపల్లి - కాశాపారెం కోట రెడ్డిగార్లు-ఎన్నికైనారు //దద్దవాడి—కాకిదర్లి నియోజకవర్గంలో చేసిన పడ్డందువల్ల ఎన్నికోద్యోగి వివాదాన్ని పరిష్కరించమని ఎ పి సి సి కోరారు లేదా మళ్లీ ఎన్నిక జరుపించవలసిందిగా సూచించారు ఇక్కడి తిమ్మారెడ్డి, శోభిరెడ్డిగార్లు పోటీ చేశారు

అనుములపేడు: పిడతల రంగారెడ్డిగారు ఎన్నికైనారు (స్వ వి)

తిరుత్తని తాలూకాలో పంటల పరిస్థితి

తిరుత్తని, ఆగస్టు 18 గడచిన వారాలు గేండ్లు మాదిరిగానే ఈ ఏడాది కూడా వర్షం పుష్కలంగా కురవలేదు ఈతాలూకాలో వేసిన వేరుశనగ, పత్తి, కొర్ర పైరులు ఎండి సమూలంగా మాడిపోయాయి బావులలోకూడ నీరులేదు పశువులకు గ్రాసంకరువైంది పంటల పరిస్థితి యిలావుండగా తిండిగింజలు చీకటిబజారులో వచ్చివియ్యం బస్తా 1 కి రు 97-8-0, పప్పులు రు 60/- కొనిన అమ్ముతున్నారు ఈ ప్రాంతాలలో బ్రదుకు దుర్భరమౌతున్నది

(స్వ వి)

ఖమ్మంమెట్టులో లేబర్ కాలనీ వివాదం

ఖమ్మంమెట్టు, ఆగస్టు 21: ఈ పట్టణంలో ధాన్యం బజారు తూర్పువైపున కార్మికుల వసతిగృహాల నిర్మాణ విషయంలో హరిజనులు చేసిన ఫిర్యాదు తాలూకు వివారణలు జరుపటానికి తెలంగాణా స్థానిక సంస్థల యిన్‌స్పెక్టరుగారు యిక్కడకు బాలుసుగోజాల (కిం) వచ్చి మకాంచేశారు ఇన్‌స్పెక్టరుగారు ఈ ఫిర్యాదుల విషయంలో అవసర దర్యాప్తులు తీసుకోవలసిందిగా పురపాలక సంఘానికి వుత్తరువుచేశారు వరంగల్లు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం యిక్కడి యీ 28 వ సమావేశం కానున్నది. (స్వ వి)

రాష్ట్రంలో చౌకధర ధాన్యం అంగళ్లు

మదరాసు కౌన్సిలులో ప్రశ్న

మదరాసు, ఆగస్టు 28 మదరాసు కౌన్సిలు యీవాళ శ్రీ ఆర్ వి రామకృష్ణరాజాగారి అధ్యక్షతనమ సమావేశమైనపుడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఆర్ సూర్యనారాయణ రావుగారు రాష్ట్రంలో చౌకధర ధాన్యం అంగళ్ల సంఖ్య గూర్చి అడిగిన ప్రశ్నకు ఆహారమంత్రి సమాధానంలో యీక్రింది వివరాలు తెలిపారు

81-5-51 తేదీవరకు ఆయా జిల్లాలలో స్థాపించిన చౌకధర ధాన్యం అంగళ్లు రాష్ట్రం మొత్తంమీద 4451 అయి యున్నది వాటిలో 10232 గ్రామాలవారు 8293699 మంది ప్రజలు ఆహార ధాన్యములు పుచ్చుకుంటున్నారు

అనంతపూరులో 84 అంగళ్ల ద్వారా 59 గ్రామాలు 89267 ప్రజలు, బళ్లారిలో 44 అంగళ్లు 104 గ్రామాలు 20690 ప్రజలు, చిత్తూరులో 287 అంగళ్ల ద్వారా 872 గ్రామాలు 277451 జనులు కడపలో 86 అంగళ్ల ద్వారా 57 గ్రామాలు 44254 ప్రజలు, తూర్గోదావరిలో 891 అంగళ్లద్వారా 278 గ్రామాలు 578519 మంది ప్రజలు, పశ్చిమగోదావరిలో 887 అంగళ్లద్వారా 409 గ్రామాలు 417222 ప్రజలు, గుంటూరు 467 అంగళ్లద్వారా 439 గ్రామాలు 885574 ప్రజలు, కృష్ణలో 61 అంగళ్లద్వారా 11 గ్రామాలు 79158 ప్రజలు, కర్నూలులో 78 అంగళ్లద్వారా 805 గ్రామాలు 63883 ప్రజలు, నెల్లూరులో 172 అంగళ్ల ద్వారా 462 గ్రామాలు 216938 మంది ప్రజలు, శ్రీకాకుళంలో 220 అంగళ్ల ద్వారా 439 గ్రామాలు 190000 ప్రజలు, విశాఖలో 846 అంగళ్లద్వారా 1848 గ్రామాలు 727917 ప్రజలు సహాయం పొందుతున్నారు

ఈ జిల్లాలలోని చౌకధర అంగళ్ల ద్వారా సప్లయి కావలసినంత గోధుమలు మైలో అన్నిటిలో నిలవయుంటున్నదని నియ్యంకూడా 2 ఔన్సుల కొప్పున పాధ్యపడే వరకు సప్లయి చేయ బడుతోందని ఒక ఉపప్రశ్నకు బదులుగా ఆహార మంత్రి గారు చెప్పారు.

బాపట్ల వ్యవసాయ కాలేజిగూర్చి ప్రశ్న

దేశ్యపు విశ్వ విద్యాలయములక్రింద నుండే బాపట్ల కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో పఠనీయ గ్రంథములు చేరే అయియున్నవు పఠనీయాంశములు బాగుపు సమానంగా నేవున్నాయనీ కోయంబత్తూరు కాలేజిలో కన్న బాపట్ల కాలేజిలో విద్యార్థులు పరీక్షలు తప్పడం ప్రతివేడూ ఎక్కువగా నే వుంటున్నదని శ్రీ ఆర్ సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు సమాధానముగా వ్యవసాయ మంత్రి శ్రీ ఏ బి శెట్టిగారు చెప్పారు బాపట్ల కాలేజిలో ఎక్కువ సంఖ్య విద్యార్థులు పరీక్షలు తప్పుచున్నందుకు కారణముగూర్చి విచారణ జరిపించే ఆలోచన యున్నదని, బాపట్లకాలేజి యిటీవల 1947లో ప్రారంభ మైనందున విద్యార్థులకు వసతటానికి తగిన వాతావరణ బహుళాలేకపోయి యుండవచ్చునని కోయంబత్తూరు నుండి శాస్త్ర పారంగతులైన ప్రొఫెసర్లను అప్పుడప్పుడుపంపి విద్యార్థులకు మంచి శిక్షణ కొనసాగుటకు సయితం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రిగారు చెప్పారు

రేషనుల తగ్గింపు

మదరాసు, ఆగస్టు 23: ఇండియా ప్రభుత్వంవారు ఇవ్వవలసిన 3 లక్షల టన్నుల బియ్యం ఇంకా పూర్తిగ అందలేదు ఇంకో లక్షటన్నుల బియ్యం సప్లయి చేసిన కొంతమేరకు పరిస్థితి సుకరమవుతుందని అనుకుంటున్నాము అని ఆహారమంత్రి నేడు శ్రీ రాజాగెట్టి కాడ్‌కు తెలిపారు

శ్రీ కోసలరాం ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రభుత్వంవారు ఏప్రియల్ 24వ జారీచేసిన వుత్తర్వుద్వారా రేషన్ ప్రమాణం తగ్గించలేదనియు, అయితే తిప్పగావున్న కొలమానము పరిచేయుటవల్ల కొంత రేషన్ తగ్గిందనీ ఇటువంటి సందర్భంలో ముందుగా వెల్లడించ వలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదని అన్నారు

కొలతకు బదులు తూకంపద్ధతి అమలు జరుపుటవలన కొన్ని చిక్కులున్నందున ఆ విషయాన్ని వాయిదా వేయుట మంచిదని ప్రభుత్వం తలచిందని శ్రీ గోపాలస్వామి ఉపప్రశ్నకు మంత్రి గారు సమాధానం ఇచ్చారు

శ్రీ కాళేశ్వర రావుగారు ప్రభుత్వంవారు తయారుచేసే అంగళాలలో బ్లాక్ మార్కెటులో దొరికే బియ్యమును కూడా లెక్కపెట్టుకుపున్నారా యని అడుగగా గ్రామాల్లో రేషనింగ్ లేదనియు, ఉత్పత్తిదారు పోదర ప్రజలకు మిగులు ధాన్యమును సప్లయి చేయని ఎడల ప్రభుత్వంలోపం కౌదని మంత్రిగారు సమాధానం ఇచ్చారు

శ్రీ యస్ మూర్తి ప్రశ్నకు సమాధానంగా ప్రస్తుతపు సరకు నిల్వను బట్టి 6 ఔన్సుల బియ్యం ఇస్తూవున్నారనీ ఇబ్బందులనే ఊహించుకో కూడదనీ పైపెచ్చు మనకు బియ్యం కోటా పెరిగి బియ్యం రేషన్ పెంచగలమని అనుకుంటున్నామని మంత్రిగారు చెప్పారు

నగరంలో బస్సు సర్వీసు

మదరాసు, ఆగ 28: "ఇంతవరకు బస్సులలో తూర్పు నే అవకాశమును ఎక్కువ చేయ దలచుకున్నాం కాని ఇప్పుడు దాంతోబాటు జనం పత్తిడిని తగ్గించుటకు ఎక్కువ బస్సులను నడుపుట గురించి కూడా ఆలోచిస్తూవున్నాం" అని పభాకాయతుడు శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో జల్లడించారు

శ్రీ యస్ కాకర్ప ప్రశ్నకుఇచ్చిన సమాధానంలో 1951 మే మాసంలో సగటున జిల్లా రహదారులమీద తిరిగే 18 బస్సులలోగాక 288 బస్సులు తిరిగాయనీ ప్రతి బస్సూ సగటున రోజులు 142 మైళ్ళుప్రయాణం చేసిందని చెప్పారు సగటున రోజుకు రు 60900 లు వసూలై రు 28100 ఖర్చు అయిందని కూడా మంత్రిగారు తెలియ చేశారు

జిల్లా రహదారులలో తిరిగే బస్సులను కూడా నగరములోకి మళ్లించుటగురించి కూడా ప్రభుత్వంవారు పరిశీలించగలరని ఉపప్రశ్నలకు సమాధానం ఇస్తూ మంత్రిగారు అన్నారు

శ్రీ కొక్కిళి రామమూర్తి బస్సులు కాకుండా ప్రయాణీకులకు అవసరమైనన్ని సంఖ్యలో బస్సులు నడపడం ప్రభుత్వ గౌరవ పత్యేకత గాంధి

మం 12 30 కంటోన్మెంట్ ముసేస్ అసెంబ్లీ (ఆ) 1 హిందీలో సినిమా కార్యక్రమం 1-30 అంగ్లమున వార్తా 1-40 సినిమా పాటలు (ఆ) 1 50 తెలుగున వార్తా

సాం 5-30 మహారాష్ట్రీయుల కార్యక్రమం 6 అంగ్లమున వార్తా 6-10 పాపిక ప్రకటనలు 6 26 దాదామహల్ కవితాపఠనం 6-35 ఆకాశవాణి లోకం ఉర్దూ ఆనాబుల 6 45 గ్రామసీమ కవుల జీవితము సేమన ప్రవచనం వృద్ధరక్షణ విశేషాలు మాట్లాడే దరమ వార్తా పఠనము 8 15 ప్రక గం 8 30 దిల్లీకా రామ్ సింగ్ 8-40 మహిళా సంఘాల అభిప్రాయం 9 అంగ్లమున వార్తా 9-15 హిందీలో వార్తా 9-30 శాస్త్రీయ సంగీతం 10 15 ముగింపు

కార్పొరేషన్ బ్యాండ్

మద్రాసు ఆగస్టు 24: కీర్తనకు పూనకమర్చి రోజువంటి నెహ్రూ పార్కువద్ద పేపు పాడుతూ కాలం బదువ్వర గంటలకు కార్పొరేషన్ బ్యాండు వాద్యసమ్మేళనం ఉంటుంది

పుట సరించి కూడా ఆలోచిస్తూవున్నాం" అని పభాకాయతుడు శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో జల్లడించారు

శ్రీ యస్ కాకర్ప ప్రశ్నకుఇచ్చిన సమాధానంలో 1951 మే మాసంలో సగటున జిల్లా రహదారులమీద తిరిగే 18 బస్సులలోగాక 288 బస్సులు తిరిగాయనీ ప్రతి బస్సూ సగటున రోజులు 142 మైళ్ళుప్రయాణం చేసిందని చెప్పారు సగటున రోజుకు రు 60900 లు వసూలై రు 28100 ఖర్చు అయిందని కూడా మంత్రిగారు తెలియ చేశారు

జిల్లా రహదారులలో తిరిగే బస్సులను కూడా నగరములోకి మళ్లించుటగురించి కూడా ప్రభుత్వంవారు పరిశీలించగలరని ఉపప్రశ్నలకు సమాధానం ఇస్తూ మంత్రిగారు అన్నారు

శ్రీ కొక్కిళి రామమూర్తి బస్సులు కాకుండా ప్రయాణీకులకు అవసరమైనన్ని సంఖ్యలో బస్సులు నడపడం ప్రభుత్వ గౌరవ పత్యేకత గాంధి

మం 12 30 కంటోన్మెంట్ ముసేస్ అసెంబ్లీ (ఆ) 1 హిందీలో సినిమా కార్యక్రమం 1-30 అంగ్లమున వార్తా 1-40 సినిమా పాటలు (ఆ) 1 50 తెలుగున వార్తా

సాం 5-30 మహారాష్ట్రీయుల కార్యక్రమం 6 అంగ్లమున వార్తా 6-10 పాపిక ప్ర

KALAINESAN
CINEMA TELUGU WEEKLY
EDITOR: A.D.SABAPATHY
PRICE. 0-2-0
ANNUAL SUBSCRIPTION RS. 7/-
MANAGER:
'KALAINESAN',
MADRAS-14.

ఆంధ్ర, రాయలసీమ, హైదరాబాదు అంతటా ఏజంట్లు కావలె

ధాతువర్ధని

జుక్కలన్నమునకు ఎలా ఏమైనప్పటి కాళ్లు నొప్పులు, బలహీనత, గుండెదడ మేహము, విర్కాశ అతిమూత్రం మొదలగు వంటి ఇంద్రియమును వృద్ధిపరచి అధిక సంతోగశక్తినివ్వును ఫీసు రు 4-12

వైద్య మూలంగుంట సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ 3
(అమ్మకాలకు కలదు)

బహిష్కు ఏ కారణం వలన ఎంత కాలం గా విరిగిపోయినా "మంకీ రేచని"ని ఉపయోగిస్తే 14 గంటలలో విరిపాయంగా మలబద్ధం అవవచ్చును, అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన విగ్రహం అమోఘంగా పని చేస్తుంది విరసాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 6-0-0 శాస్త్రీక గుణమిచ్చేది రు 3-0-0

వి పి అర్డు 14 అణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్యక్షీణత వరాల దౌర్బల్యం శక్తి హీనత మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది 7 రోజుల ఉపయోగిస్తేచాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-0-0

KAVIRAJ C KABYATIRTHA
70 cornwalis street Calcutta 6.

తిరిగి సగంకంటే తక్కువ ధరకు
15 రోజుల వరకు మాత్రమే

పేరొందిన స్విస్ ఫ్యాక్టరీలో తయారైన రిస్టువాచీలు వరిది కి సంబంధించి గ్యారంటీ



లేడీస్ వాచీ — 24/- 11/-
జెంట్స్ — 28/- 13/-
ఇంగ్లీషు అలారం క్లాక్ — 16/- 19/-

No 525 SIZE 6½
5 బాయిల్డ్ రోల్డ్‌గోల్డ్ 26/- 34/-
15 " 36/- 45/-
15 " .. 20 మైక్రోన్స్ 36/- 48/-



No 526 SIZE 10½
13 స్టీల్ క్రోమ్ కేసు 20/- 18/-
5 బాయిల్డ్ క్రోమ్ కేసు 30/- 28/-
15 " రోల్డ్‌గోల్డ్ .. 38/- 48/-
15 " .. 20 మైక్రోన్స్ 60/- 52/-



NO 627, MIRAN SHAPE SIZE 5½
5 బాయిల్డ్ క్రోమ్ కేసు 25/- 22/-
5 " రోల్డ్‌గోల్డ్ .. 32/- 25/-
3 వారీలు అరరుపోతే కొత్తవి

PIONEER WATCH C
POST BOX NO 11428 CALCUTTA

Edited Printed & Published by
S. Sambha Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

గవర్నరు ప్రసంగంలో ఆంధ్రరాష్ట్ర ప్రసక్తి లేనందుకు సభ్యుల విమర్శ

అసెంబ్లీలో చర్చ: సవరణల ప్రతిపాదన

మద్రాసు, ఆగస్టు 23 మద్రాసు అసెంబ్లీలో ప్రశ్నల కాలానంతరం అధ్యక్షులు లేవప్పుడు నీతిసాహెబ్, కొత్తారి, కోసలరాం, వేముల కూర్మయ్యగారలు అధ్యక్షస్థానాన్ని అలంకరించడానికి ఒక క్రమాన్ని ఏర్పరచాలని నేడు స్పీకరు ప్రకటించారు అనధికార కార్యక్రమం జరుగకపోతే ఈ అధికార కార్యక్రమం జరిపించవలసినదని సభ్యులు తెలపవాడ గోపాలరెడ్డిగారు ప్రతిపాదించారు కె ఆర్ కరంతంగారు పద్నే అనధికార కార్యక్రమం ఉన్నదాన్ని ప్రభుత్వం అధికార కార్యక్రమాన్ని తీసుకురాకుండా మీరా ఇవ్వాలన్నారు అయ్యంగారు కాళేశ్వరరావుగారు వరకట్న నిషేధానికి తాము ఒక తీర్మానాన్ని నోటీసు ఇచ్చామనీ, ఇంకా ఇతర ముఖ్య కార్యక్రమం ఉన్నదనీ అన్నారు సభాధ్యక్షులు ఈ తీర్మానం ప్రస్తుతానికి సంబంధించిన దన్నారు సభాధ్యక్షులు ప్రతిపాదనకు సభ్యులు అంగీకరించారు

తర్వాత అభినందన తీర్మానాలకి అనేక సవరణలు ప్రతిపాదింపబడినాయి గవర్నరుగారి ప్రసంగంలో ఆంధ్రరాష్ట్ర ప్రస్తావన లేనందుకు విచారాన్ని తెలుపుతూ ఎం ఆర్ అప్పారావుగారు, పులిచింతల సుబ్బారావు ప్రాజెక్టుల ప్రస్తావన, స్వయంపోషక ప్రమేయము లేనందుకు వి యస్ మూర్తిగారు, ఆహార వస్త్ర సమస్యల పరిష్కరించుటకు ఒక ప్లాను లేనందుకు, శ్రేయోరాజ్యంగా రాష్ట్రాన్ని చెయ్యలేకపోయినందుకు అసంతృప్తి తెలుపుతూ తెన్నేటి విశ్వనాథంగారు, వ్యవసాయకూలీలు, చేనేతవారి, ఆంధ్రరాష్ట్ర సమస్య పరిష్కరించనందుకు వెన్నెలగంటి రాఘవయ్యగారు, హరిజన సమస్యను పరిష్కరించనందుకు ఎస్ నాగప్ప మున్నగువారు విచారాన్ని అసంతృప్తిని తెలుపుతూ సవరణలు ప్రతిపాదించారు వాణ్రేవు జగ్గరాజు, పైడా వెంకటనారాయణగారలు రెండు సవరణలు తెచ్చారు.

కూలీస్ ఆఫ్ కౌన్సిల్‌లో ఒక సవరణపై చర్చ జరిగినా ఇక్కడ ఏ సవరణా సమగ్రంగా లేనందున అన్ని సవరణలు ప్రతిపాదించ మన్నామనీ, ప్రతి సభ్యునికి 15 నిమిషాలు మాట్లాడుటకు వ్యవధి ఇస్తున్నామనీ స్పీకరు తెలిపారు

ఎం ఎస్ ఎ మజీద్ గారు తమ సవరణపై మాట్లాడుతూ గవర్నరు దంపతులపై తమకు అపూర్వమైన ఆదరాను రాగములు ఉన్నా, వారి సలహాదారుల చర్యలను తీవ్రంగా విమర్శిస్తున్నామన్నారు ఆహార వస్త్ర సమస్యలను వారి సచివులు పరిష్కరించలేక పోయారన్నారు కాంగ్రెస్ కన్న దేశంలో ఉత్తమసంస్థ లేకపోయినా, విశేషాలవల్ల విచ్ఛిన్నమై ఉన్నదనీ, కాంగ్రెస్ వారంటే బజారులో హేళన చేస్తున్నారనీ [కాంగ్రెసుసభ్యులు !—లేదు, లేదు - అని కేకలు] మహాత్ముడు చెప్పినట్లు కాంగ్రెసును స్వరాజ్యం వచ్చాక రద్దు చేసిఉంటే దాని మధురస్మృతులు భావితరాలవారికి ఉండేవనీ, అన్నారు కాంగ్రెసు బానుపడిపోతే కష్టపడి పాధించిన స్వరాజ్యం వెయ్యిరాళ్ళ పోలదనీ, కాంగ్రెసు పేరు పంకిలమై పోగలదనీ, హెచ్చరించారు

వి పట్టేశన్ గారు గవర్నరుగారు రాష్ట్రమంతా తిరిగారు గాని మధ్యతిరగక పుటుంబాలను పోయిచూసి అన్నవస్త్రాలకు, నిత్యజీవితానికి పడే కష్టాలు కండ్లార చూడగలరనీ, కాంగ్రెసువారు చేసిన మేళ్లను గ్రహించగలరనీ అన్నారు ఇది శ్రేయోరాజ్యంగాక పోలీసు రాజ్యంగా పే ఉన్నదనీ అన్నారు కాని ప్రభుత్వం వారు రామరాజ్యాన్ని సృష్టించామనుకోవచ్చు ప్రజల కష్టాలకు అంతు లేకున్నది మద్యనిషేధం అమలుచేసి, సర్వాధికారాలు చేతులో ఉంచుకొని, మళ్లీ విచారణకమిటీ వేస్తామనటం హాస్యాస్పదం హత్యలు జరుగుతున్నాయంటే విచారణకమిటీ వేస్తారా? అదికరకు మద్యంవల్ల వచ్చే 17 కోట్లు పోగొట్టుకొని పెద్ద ప్రాజెక్టులకు పూనుకోవటం అవివేకమన్నారు

వి ఎం రామస్వామి మొదల్యారుగారు గతి బాల్లేళ్లలో కాంగ్రెసు చక్కగా పరిపాలించిందన్నారు ఒక్కమనిషి తిండిలేక చచ్చిపోలేదు స్థిరమైన, క్రమమైన ప్రభుత్వాన్ని ఏ ఇతర పార్టీలయినా నెలకొల్పగల్గితే ప్రజలు తప్పక ఒకయత్నమైనా చేసి వారి అయితే కాంగ్రెసుకన్న దేశాన్ని ఉద్ధరించగల మహత్తర సంస్థ మరొకటిలేదు ముజీద్ గారు పైతిందీన్ని అంగీకరించక తప్పదు శ్రేయోరాజ్యం ఒక్కరోజులో అవతరించదు ఇంగ్లాండు ఏండ్లతరబడి దానికై కృషిచేస్తోంది "ఉయ్యాల" నుంచి "శ్మశానం"వరకు ప్రజల నిత్యజీవితవస్తువులను వారు కంట్రోలుచేసి దేశాన్ని బాగుచేయడానికి యత్నిస్తున్నారు చెన్నరాష్ట్రంలో వాక్ స్వాతంత్ర్యం ఉంది ఇది ఎన్నటికీ పోలీసు రాజ్యంగా రాష్ట్రాలలో ధాన్యాలుఉన్నా, ప్రజలు కొనుక్కోవడానికు డబ్బులేకుండా ఉన్నారు అందువల్ల ప్రజలకు పనికల్పించి వారికి డబ్బులిచ్చేటు చూడాలి ఉత్తరార్కాడు జిల్లాకు నీటిపారుదల సౌకర్యాలు పెంచాలన్నారు

అలా ఉల్లాభాగారు ప్రభుత్వం ప్రజలఎడ తన విధ్యుక్తాన్ని నిర్వర్తించలేక పోయిందన్నారు

కె ఆర్ కరంతంగారు రేషనింగు రద్దుచేసిన ప్రజలను వారి కర్మ వారిది అని ప్రభుత్వం వదిలివేశారనీ, వారు తిండిలేక మలమల మాడుతున్నారనీ, ప్రభుత్వ నిర్లక్ష్యం క్షంతవ్యంగాదనీ అన్నారు కొత్తపన్నులు వెయ్యటం దుర్భరమన్నారు వ్యవసాయ దారులను కాంగ్రెసు ఖాతిరు చెయ్యకపోవడమే కాంగ్రెసునుంచి తాము నిష్క్రమించడానికి కారణం అన్నారు

అంతటితో సభవారు ఫలహారాలకు లేచారు

ఫలహారానంతర చర్చ

కె ఆర్ కరంత్ గారు ఫలహారానంతరం ప్రసంగం సాగిస్తూ రైతుల స్థితిని బాగుపరచే సంస్కరణలను అమలుపరుస్తామని చేసిన వాగ్దానాలను ప్రభుత్వం అమలు పరచక పోవడం విమర్శించారు భూ సంస్కరణముల గూర్చి అనేక కమిటీలు నివేదికలు ప్రభుత్వంవద్ద యుండగనే ఉన్నతి వాటి నిపాదన్నులను పరిశీలించి ఒక తక్షణ క్రమైన భూ సంస్కరణల శాసనం చేయటానికి చిల్లు తీయాలు చేయవచ్చునియు అవని చేయటానికి ప్రభుత్వం వెనుకాడరాదని అన్నారు

శ్రీకె శ్రీమన్నారాయణ రాష్ట్రంలో ఆహారదుస్థితి తొలగించటానికి అవసరమైన చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకోవాలని, కేంద్రప్రభుత్వంతో పోరాడియైనా సప్లయిలను పొందటానికి ఆహారమంత్రియత్నించాలని చెప్పారు మంత్రులు ప్రజలవిశ్వాసం గోల్పోయియున్నారని, అందువల్ల ఉత్పత్తిదార్లనుండి రావలసినంత ఆహారధాన్యములను వారు యివ్వకున్నారని ప్రజల విశ్వాసం మారగనే లాగున మంత్రులప్రవర్తించవలెనని అన్నారు మద్యపానానికి అలవడిన వారు ధైర్యంగా తమకు కొంత సాయం కావాలని కోరితే అట్టివారికి కొంత కోటాను యిచ్చేందుకు ఏర్పాటు చేయవచ్చునన్నారు దానిమూలంగా దొంగసారాయం కేసులను అణచటానికి వీలగునని శ్రీభాష్యంగారు సూచించారు

వి వి మునుస్వామి నాయిడుగారు హరిజనులకు ప్రభుత్వంచేసిన సహాయం ఇంకా చాలదన్నారు ఆంధ్రరాష్ట్రం చెన్నెలగంటి రాఘవయ్యగారు గవర్నరుగారి ప్రసంగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని గూర్చి ఏమిచేశారో చెప్పి ఉండాల్సింది అన్నారు భారతిప్రభుత్వం మీదభారం ఉండి ఉండవచ్చు గాని స్వామీపేతరాంగారు 15 వ తేదీన ప్రాయోపవేశం ప్రారంభించారు స్థూలంగా సమాధానం కుదిరిన చోట భాషాంతర్రాష్ట్రాని కార్మాణానికి లూకోలేవచ్చునని భారతప్రధానమంత్రి చెప్పారు గవర్నరుగారు 20 వ తేదీన చేసిన ప్రసంగంలో ఈసంగతి ప్రస్తావించకపోవడం విచారకరం భారతి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యను గూర్చి మద్రాసు ప్రభుత్వం చెప్పాలి పరిహారపు నిర్ణయ సంఘాన్ని వయ్యమవాలి భారతప్రభుత్వము, మద్రాసు ప్రభుత్వం ఈప్రముఖుని ప్రాణాన్ని కాపాడాలి అని రాఘవయ్యగారు అన్నారు

సేదీ సాహెబ్‌గారు ఈ సమయంలో అధ్యక్షస్థానంలో కూర్చున్నారు

గ్రామాల్లో రేషనింగు రద్దు చేసిన చోట బహిరంగమైన బజారు రేటికటి బజారుగ పరిణమించినదనీ, ప్రభుత్వం ఇందుకు బాధ్యతి తిప్పించుకొనివీలభం లేదనీ, లేనిచోట ఆహార ధాన్యాలు పంపబడలేనని రాఘవయ్యగారు సూచించారు పేదలకు కావలసిన బట్టతయారు అయ్యేట్లు ప్రభుత్వం చూడాలి అన్నారు

బయ్యా సూర్యనారాయణమూర్తిగారు ప్రజల అసంతృప్తి పదే తిరంగాలు ముంచుకు వస్తున్నవన్నారు ఆంధ్ర ప్రాజెక్టులను మద్రాసు మంత్రులు నిర్లక్ష్యం చేశారు వ్యవసాయ కూలీల ఋణాలను పూర్తిగా రద్దు చేస్తామన్నారు గాని చేయ లేదు [మాధవమీనన్ గారు మేము అనవచ్చు] మాధవమీనన్ గారు అన్నమాట కావదగు భూమి సంస్కరణల నివేదికలో భూమి ఎవ్వరిదో నిర్ణయించలేదు ఇతర వృత్తులలో నిభాగ్యమునకు పరిమితి ఏర్పరచవప్పుడు రైతుభూమికి ఎందుకు పరిమితి ఏర్పరచాలి వ్యవసాయ కూలీల సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదు వ్యవసాయ తిరుగుబాటు, వ్యవసాయ కూలీలకు తగు భృతి లభించటానికి, రైతుకు, కూలీకి సామరస్యం నెలకొల్పటానికి ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసుకురావాలి నెల్లూరు జిల్లాలో ఇద్దరు హరిజనులకు ఇంజనీరింగు కాలేజీలో ప్రవేశం ఇవ్వలేదు మంత్రిగారి కడిగితే విచారిస్తామంటారు దీనికి ఎంతకాలం పడుతుందో భగవంతునికి తెలియాలన్నారు

అయ్యదేవర కాళేశ్వరరావుగారు కాంగ్రెసుకన్న ఉత్తమ సంస్థ లేదన్నారు కాంగ్రెసులో ఉన్న కల్మషాన్ని కడగటానికి పెద్దాపురం కంకణం దాల్చారు వారికి జయమగుగాక! జమీందారీల రద్దు కాంగ్రెసు ప్రభుత్వము చేసిన మహత్కార్యం ఈ కాలపన్నులు వేయరాదన్నారు కాంగ్రెసులకు గూడా మేలు చేసింది భూమి సంస్కరణను గూర్చి ప్రభుత్వము ఆలోచిస్తుంది అయితే ఈ విషయాన్ని జాగ్రత్తగా ఆలోచించాలి ఎన్నికల అనంతరం ఈ వ్యవహారం జయప్రదంగా పని చెయ్యవచ్చు మద్యనిషేధం పూర్తిగా ప్రవేశపెట్టి కాంగ్రెసు మేలుచేసింది హరిజనులకు ఆలయప్రవేశం జరిగింది స్వరాజ్యం వచ్చిన వాళ్లో సంవత్సరాదిన ప్రజకు ఉత్సాహం లేకపోయింది ఎందువల్ల? తిండికి తిప్పలు వచ్చినవి విజయవాడలో మూడింట రెండు వంతులు కార్మికులు, వారికి కాంగ్రెసులో విశ్వాసం ఉంది అయితే వారికి ఆచరణలో ప్రణాళికలను అమలుచెయ్యాలి ఆకాన్సుల భోజనంతో వారెల్లా బ్రతుకుతారు? విజయవాడ ధాన్యాగారం మధ్యన ఉన్నది అక్కడ కూడా తిండికి ప్రజ కటకట పడుతున్నారు అక్కడకి కొన్నులు వెయ్యాలి అయినా ఇప్పించాలి క్రిందటి దినం పరులో తిండికి మరీ అవస్థ అయిపోయింది 'మైలో' ఎవ్వరూ పుచ్చుకోవడంలేదు ఆహార ఉద్యోగుల వర్తన గూడా మారాలి పేదలకు ఆహార, వస్త్ర, నివాస సమస్యలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిష్కరించాలన్నారు

ఇబ్రహీం సాహెబ్‌గారు పొచ్చు ధరలు తగ్గేటట్టు ప్రభుత్వం చూచిన పేదలకు గొప్ప ఉపకారం కాగలదన్నారు

ఫెర్నాండెజ్ గారు ప్రభుత్వానికి వచ్చిన కష్టాల్లో ప్రభుత్వం ప్రశంసనీయంగా పనిచేశారనీ ఇంతకన్న ఎవ్వరుగాని ఉత్తమంగా పనిచెయ్యలేరనీ, పీకే పెద్దగలరనీ అన్నారు ఆహార మంత్రిమటుకు ఇంతకన్న సమర్థులు కావాలన్నారు

ఎస్ నాగప్పగారు హరిజనులకు ప్రభుత్వం చేసిన కృషి తృప్తికరంగా లేదన్నారు మా జిల్లాలో ఒక హరిజన కుటుంబం పెళ్ళి ఊరేగింపు చేసుకోవాలంటే వీలులేక పోయింది అస్పృశ్యత నివారింపబడిందన్న దాంట్లో పత్యేం లేదన్నారు వ్యవసాయ కూలీలకు న్యాయం జరగలేదన్నారు మంత్రులు బుకాయింపుజార్లయ్యారు.

శ్రీ అల్లూరి 'బుకాయింపుదార్లు' అవడం న్యాయమా?

అధ్యక్షులు: మీరు అనుట అన్నారా?

నాగప్ప అన్నాను వారికి కష్టమైతే ఉపసంహరించుకుంటా మన్నారు (నవ్వు)

హరిజనులకు రక్షణ లేదన్నారు

మంత్రులు సంచారాలు విరమించుకుంటే ఎన్నికలు న్యాయంగా జరగవచ్చునని నాగప్పగారన్నారు

శ్రీవెంకటి లింగరాజాగారు గవర్నరుగారి ప్రసంగం మంత్రుల ఉపన్యాసపారాంశంగా, ఉన్నదని ప్రజలు శ్రేయోరాజ్యానికి ఎదురుచూస్తుంటే పెళ్లికొడుక్కు అరుంధతిని చూపిన చందాన ప్రజకు పన్నులు చూపిస్తున్నారు ప్రజలడబ్బును గాంధీజగరం పేరు పెట్టి ధనవంతులకు సహాయం చేస్తున్నారు ఒక గ్రామంలో కాంగ్రెసుకు సహాయం చెయ్యలేదన్న పంచాయతీబోర్డు అధ్యక్షుని తొలగించారు రామపాదసాగరం ప్రాజెక్టుగురించి ఆంధ్రులు అందోళన చేశారు అయితే చిన్న ప్రాజెక్టులు పెద్ద ప్రాజెక్టుకు శత్రువులు అన్నారు కృష్ణా పెన్నాదుమ ప్రాజెక్టు రామపాదసాగరాన్ని త్రోసివేశారు కృష్ణా పెన్నాదు పులిచింతలను మింగివేసింది కృష్ణా పెన్నాదువల్ల పరదలు ఆంధ్రజిల్లాలకు, మేలు దక్షిణ జిల్లాలకు గోదావరి, కృష్ణా, పెన్నా, పాలారు నదులను క్రమంగా కాల్వలతో కలిపి అన్నిప్రాంతాలవారికి సమబుగా పంచడానికి ఆంధ్రులకు అక్షేపణ లేదన్నారు ప్రక్కన గోదావరి ఉన్న రాజమహేంద్రవరానికి మంచినీటి సమస్య తీరలేదన్నారు చోళవాడు స్కీము ఏదో పాకు చూపి వాయిదా వేస్తున్నారన్నారు త్వరలో ప్రాజెక్టు పథకం చెయ్యాలన్నారు

ఎం ఆర్ అప్పారావుగారు ప్రజల భాషలో పరిపాలన జరిగినరోజు నే నిజమైన స్వరాజ్యం పార్థకం కాగలదు కాంగ్రెసు పర్కింగు కమిటీవారు గూడా ఈ విషయంలో తీర్మానంచేసి ఉన్నారు స్వామి సీతారాంగారు ఈ పంచ ప్రాణ ప్రాయోపవేశానికి పూనుకున్నారు ప్రభుత్వంవారు త్వరలో పరిహారపు సంఘాన్ని నియమించి, ఎన్నికల ముందే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి తగుచర్య తీసుకోవాలి కృష్ణా పెన్నాదు, రామపాదసాగరం ప్రాజెక్టులకు ప్రథమ ద్వితీయ స్థానాలు ప్రణాళికలో ఇవ్వడం పంతోమకరము బుడమేరు ప్రాజెక్టుకు 19 స్థానం ఇవ్వడం గాక ఇంకా త్వరగా నిర్మించాలన్నారు కృష్ణపెరమాదారి పంటెన నిర్మించడం అత్యవసరమన్నారు

గరిమెళ్ల కుమారస్వామిగారు వంశధార ప్రాజెక్టును శీఘ్రంగా నిర్మించాలన్నారు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో పాల్గొన్నందుకు గాక, బాల్లేళ్లబట్టి ప్రజలు కోరుతున్నందువల శ్రీ కాకళంలో కాలేజి వచ్చిందన్నారు ఇంకా ఆంధ్రదేశంలో చాలా కళాశాలలు వచ్చినవన్నారు తమ జిల్లాను విభజించివందుకు కుమారస్వామిరాజా మంత్రివర్గం వారిపేర్లు సుదర్శనాలతో వ్రాయబడతాయన్నారు

జి రాజమన్నారుచెట్టిగారు మంత్రులు ప్రజల కష్టాలను తీర్చి తమ ఉనికిని పార్థకం చేసుకోవాలన్నారు

శ్రీమతి లక్ష్మీకంతరఅయ్యర్ ప్రజలకు కావలసిన అన్న వస్త్రాలను ప్రభుత్వం సమకూర్చి చేయవలసినదనియు అంతటితో ఫలహారపటికి వాయిదా పడింది

మదరాసు కౌన్సిలు చర్చ

మదరాసు ఆగస్టు 23 మదరాసు కౌన్సిలు యీ వారం శ్రీ ఆర్ బి రామకృష్ణరాజాగారి అధ్యక్షతను సమావేశమైనపుడు గవర్నరు ప్రసంగం గూర్చి చర్చ సాగింది

డా॥ కాజాడ్రీగారు ఆహార కొరతను తీర్చేందుకు టాపియోకాను కృత్రిమ పరిధాన్యం తయారు చేయించుటకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు

కె టి ఇబ్రహీంగారు ప్రజలు ఉడుములపేట మొదలగు అనేక స్థలాలలో త్రాగేందుకు మంచినీరు లేక బాధపడుతున్నారని, వారికినీరు సప్లయి చేయటానికి తగు ఏర్పాట్లను ప్రభుత్వం చేయాలని విన్నవించారు ఆహార క్షీణత్వామంతటా అత్యంత దుర్భరముగా నున్నదని, అధికోత్పత్తికి దోహదమివ్వటానికి కలయూనిటి పనులు అభివృద్ధికి ప్రభుత్వంవారు వెంటనే పూనవలెనని అన్నారు

రాబోవు ఎన్నికలను ప్రతిపక్షాల వారికి యేలాంటి ప్రతిబంధకాలు లేకుండా జరపాలని కోరారు ముస్లిం లీగువారిని కొందరిని కాంగ్రెస్ ప్రతినిధులుగా చేర్చుకోవేందుకు శ్రీ వి గోపాలరెడ్డిగారు ముస్లింలీగుతో జరిపిన సంభాషణలను వారి ప్రయత్నాలను అందరూ ఆమోదింప దగినవే యని అన్నారు.

ముంత్రి మాధవమీనన్ గారు ముస్లింలీగుతో శ్రీ గోపాలరెడ్డిగారు జరిపిన సంప్రతింపులు గూర్చి ఇబ్రహీం గారు సభలో ప్రస్తావించడం అప్రస్తుతమని ఆక్షేపించారు అసెంబ్లీ అధ్యక్షులవారు ఇబ్రహీంగారిని ఆ విషయం గూర్చి మాట్లాడరాదని ఆదేశించారు కాని ఇబ్రహీం గారు ఆ విషయం తప్ప మరే విషయం గాని తనకు శుభ్రమని తోచలేదని, అందువల్ల తాను మాట్లాడడం మానుచున్నానని కూర్చున్నారు

మంత్రి మాధవమీనన్ గారు యిటీవల కాంగ్రెస్ పక్షంనుండి విడిపోయిన ఆదిత్యన్ గారు కాంగ్రెస్ ప్రభుత్వం మీద గావించిన ఆరోపణ దోషమాత్రం యుక్తమైనదిగా లేదన్నారు ఐస్ ఫ్యాక్టరీల నుండి కాంగ్రెస్ ఎన్నికల నిమిత్తం ప్రభుత్వాధికారులను ఉపయోగించి డబ్బు వసూలు చేసినట్లు శ్రీ ఆదిత్యన్ గారు గావించిన ఆరోపణను ఆయన ఋజువు పరచాలని శ్రీ మాధవమీనన్ గారు సవాలు చేశారు

యోజనా హెచ్చుమణి పతి గారు కెయిళ్ళ పరిపాలన విషయంలో సంస్కరణ జరగడం చాలా ఆవశ్యకమని అన్నారు ఎన్నికల జాబితాలు తయారుకావడంలో అనేక తప్పులు యుంటూ పేర్లు తొలగిపోవుగా, నుండడం జరిగి ఉందని, అట్టి పొరపాట్లు తొలగిందడం చాలా ముఖ్యమని చెప్పారు

అంతటితో సభవారు ఫలహారములకు లేచిరి

డివ్యూటీ సైర్మన్ శ్రీ కె వెంకటస్వామి నాయుడుగారు కౌన్సిల్ మధ్యాహ్న సమావేశమైనప్పుడు మాట్లాడుతూ ప్రభుత్వం చాల ప్రశంసనీయంగా పనిచేసిందని అన్నారు

రివిన్యూమంత్రి సమాధానం

చర్చకు సమాధానం ఇస్తూ రివిన్యూ మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఇట్లా అన్నారు: గవర్నరు గారి ఉపన్యాసం ఎన్నికలను దృష్టిలో వుంచుకొని చేసినట్లుగా వుందని విమర్శించారు సభ్యుల విమర్శలుకూడా ఆదృక్పథములోనే పడిచివాయి ప్రభుత్వం ఏమి చేసిందని అడిగారు కొందరు ఇరిగేషన్ విషయంతీసుకోండి అనేకకోట్లు ఖర్చుచేశాం అనేక ప్రణాళికలు తయారుచేశాం ఆహారవిషయమై మాట్లాడేటప్పుడు సభ్యులు రాష్ట్ర మేకక్షేమం మొత్తం పరిస్థితిని గుర్తించి మాట్లాడాలి ఈ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వుత్పత్తిని ఎక్కువచేసి పరిశ్రమలకుగాక వ్యవసాయ మునకు కూడా సప్లయిచేస్తూ వున్నారు ఈప్రభుత్వం చేసిన ఘనకార్యాలలో ముఖ్యమైంది జమీందారీల రద్దు ఒకటి తరతరాలుగ వలిగిపోతూన్న జమీందారీ రైతులు లాభిపొందారు అందుకు ప్రభుత్వమే గాక, కాసరం చేసిన మీరుకూడా గర్వించ దగినది మద్యనిషేధం పూర్తిగా అమలుజరిగింది ఏ సంస్కరణైనా జనసామాన్యానికి గలిగిన లాభాలనుబట్టి పరిశీలించాలి అమల్లో కొన్ని లోపాలు వుండవచ్చు కేవల్ కోడ్ భూనీలను ఆపగలిగిందా' భూనీ భూనీలు జరగుతూనే వున్నాయి అల్లాగే అక్కడక్కడ త్రాగేవారు వుండవచ్చును అచట్టము అమలు మీయొక్క, ప్రజలయొక్క సహకారం వుంటే జయప్రదమవుతుంది దేశం అభివృద్ధి కావాలంటే ప్రణాళిక వుండాలి అందునిమిత్తం ఇండియా ప్రభుత్వం రచనాసంఘాన్ని నియమించింది వారు నివేదిక సమర్పించారు ఏరాష్ట్రంలో ఏమిజరగాలో సూచించారు ఈరాష్ట్రాను ముందు పెద్ద ప్రణాళిక చేసింది కాని వారు దానిని రు 187 కోట్లకు తగ్గించారు శ్యామసుందరేశ అభివృద్ధి సాధ్యంగాదు పన్ను ప్రజలకు భారమే అయితే, ప్రజలు అభివృద్ధి పనులు జరగాలంటున్నారు అందుచే ప్రభుత్వం వాణిజ్య పంటలమీద పన్ను వేయదలచాం 1939 దరిమిలా వాణిజ్య పంటల ధరలు విపరీతంగా పెరిగాయి మిరియాలధర 8900% వేరుశనగధర 799% పెరిగింది అయినా భూమిశిస్తు మారలేదు బొంబాయిలో ఇటువంటి కావసం ఎప్పుడో అమలు జరిగింది కేంద్ర ప్రభుత్వంవారు ఆస్తి సంక్రమణలపై పన్ను విధించుటకు ఈరాష్ట్రం ఒక మరుతుతో అంగీకరించింది అది కావసమును అయిదు సంవత్సరాలు మాత్రం అమలు జరుపాలని కోరింది

శ్రీ ఆదిత్యన్ నిన్న ప్రభుత్వం 8 లక్షయాకరాలు ఆడివిని తన స్నేహితులకు ఇచ్చిందని పెద్ద ఆరోపణచేశారు నేను ఆ విషయమై విచారణ చేశాను అది అధారరహితమైనదని తేలింది

రానున్న ఎన్నికలు గూర్చి చాలామంది ప్రస్తావించారు గవర్నరు గారు ఎన్నికలు నిష్పక్షపాతంగా జరుగ గలవని హామీ ఇచ్చారు ఆమాటనే నేను తిరిగి చెప్తున్నాను సభ్యులు చెప్పిన సూచనలను ప్రభుత్వం పరిశీలించి అమలుజరుప గలదన్నారు

సభ్యులు సవరణలను ఉపసంహరించుకున్న మీదట శ్రీ రంగారెడ్డిగారు ప్రతిపాదించిన గవర్నరుగారికి వందనములర్పించే తీర్మానం ఆమోదించబడింది

అంతట అధ్యక్షుడు సభను 27 వ తేదీ మధ్యాహ్నమునకు వాయిదా వేశారు

కౌన్సిల్‌లో ప్రజాపార్టీ ప్రత్యేక వర్గం

శ్రీ యస్ వి ఆదిత్యన్, శ్రీహరగాపు పోత్తంశ్రీ సీయల్ పరిశ్రీ రామభద్రరాజాగార్లు కౌన్సిలులో ప్రజాపార్టీగా ఏర్పడి తమ ప్రత్యేక స్థానాలను ఏర్పాటు చేయవలసిందిగా ఛైర్మన్‌ను కోరారు పైవారికి నేటి నుండి ప్రత్యేక స్థానాలు యివ్వబడ్డవి

నోటీసు

హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు కమిషనర్ల బోర్డువారియెదుట, మద్రాసు 6

మద్రాస్ హిందూ రెలిజియస్ ఎండోమెంట్సు ఆక్టు 1926 (మద్రాసు ఆక్టు II ఆఫ్ 1927) సెక్షన్ 65-ఏ (1) క్రింద నోటీసు

గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా మున్నవలో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి ఆలయము విషయములో 20-8-51 తేది 7/51 నోటీసు సంబంధ నోటీసు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా మున్నవ

గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి, ఆలయము దానికి సంబంధించిన ఎండోమెంట్లున్నూ, సరిగా పరిపాలింపబడుటలేదని బోర్డువారు మున్ముందుకు కారణము లుండుటవల్లను, సదరు ఆలయము యొక్కయు, ఆలయమునకు చెందిన ధర్మాదాయములయొక్కయు, మేలుకొరకున్ను, దిగువ తెలిపిన కారణముల వల్లనున్ను, 1927 మద్రాసు ఆక్టు 11 చాప్టర్ VI-ఏ నిబంధనలకు సదరు ఆలయము, దాని ధర్మాదాయములు లోబడి యుండునట్లు తెలియజేయుట, సదరు చాప్టరు నిబంధనల క్రింద చర్యలు తీసుకొనుట అవసరమని బోర్డువారు తృప్తిపడుటవల్లను, అట్టి నోటిఫికేషన్ యెందుకు జారీచేయగూడదో సదరు ఆలయము ట్రస్టీలు దాని ధర్మాదాయముల విషయములో ప్రయోజన మున్న తిదితిరులు 11-10-51 తేది లోపల లిఖితపూర్వకముగ కారణములు తెలుపవలసినదిగా యిందుమూలమున కోరబడుచున్నారు ఈ నోటీస